చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు.. నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది



ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 142 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం - 13 జులై - 2026 | వెల రూ. 5 /-


## కళ్ల ముందే ఘోరం..

**- వియత్నాం బోటు ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షుల కథనం**



- వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం.. 15 మంది భారతీయుల మృతి
- ఫోటోలు తీసుకుంటుండగా ఒక్కసారిగా బోల్తా పడ్డ స్పీడ్‌బోట్
- పెద్ద కెరటం వల్లే ప్రమాదం జరిగిందన్న ప్రత్యక్ష సాక్షులు
- మృతుల్లో ఏపీ, తమిళనాడు, కేరళ వాసులు
- మృతదేహాల తరలింపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు

»2

## వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్

**- హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..**

- 2027 ఆగస్టు 15 నుంచి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్
- సూరత్-బిలిమోరా మార్గంలో మొదటి సర్వీస్ ప్రారంభం
- హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి
- తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) కారిడార్‌లో భాగంగా సూరత్-బిలిమోరా మధ్య తొలి సర్వీసును నడపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గం దేశంలోనే మొట్ట మొదటి హై-స్పీడ్ రైలు మార్గంగా నిలవనుంది. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై - అహ్మదాబాద్ కారిడార్‌ను దశల వారీగా ప్రారంభిస్తారు. సూరత్-బిలిమోరా సెక్షన్ ప్రారంభమైన తర్వాత, మిగిలిన మార్గాలైన వాపి-సూరత్, వాపి-అహ్మదాబాద్, అహ్మదాబాద్-థానే, చివరగా పూర్తిస్థాయిలో అహ్మదాబాద్-ముంబై మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునేందుకు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు రెండు ఆర్థిక రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, కారిడార్ వెంబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలను కూడా వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. పుణె-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు మార్గాలు ఇందులో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దక్షిణాది రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. వీటితో పాటు హైదరాబాద్-ముంబై మధ్య కూడా మరో హై-స్పీడ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరానికి 3 హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్లను కేటాయించారు. ఇవి నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తాయి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నెట్‌వర్క్ తెలంగాణలోని అనేక జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ, రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇదే సమయంలో 'నవ్-నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 261 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట్, హైటెక్ సిటీ వంటి కీలక స్టేషన్లను ఈ పథకం కింద ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం



»2

- జూబ్లీహిల్స్‌లో అపార్ట్‌మెంట్ గేటును ఢీకొట్టిన ఫెరారీ కారు
- ప్రమాదం తర్వాత కారును వదిలేసి పరారైన వ్యక్తులు
- మద్యం మత్తులో అతివేగమే కారణమని పోలీసుల ప్రాథమిక అనుమానం
- వారంలోపే ఇదే ప్రాంతంలో ఇది రెండో రోడ్డు ప్రమాద ఘటన
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా వ్యక్తుల కోసం గాలిస్తున్న పోలీసులు




## వనస్థలిపురంలో దారుణం.. కత్తిపోట్లతో వ్యక్తి హత్య

- వనస్థలిపురంలో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య
- పనామా సమీపంలో రోడ్డుపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు
- కత్తిపోట్లతో చంపినట్లు నిర్ధారించిన పోలీసులు
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలింపు

»2

## కళాకారుల పక్షపాతి జానకమ్మ

- గాయనీమణుల నివాళులు



**నేటి శుభోదయ హైదరాబాద్ :** దక్షిణాది కళాకారుల పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని తనకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ పురస్కారాన్ని నిర్ద్వంధంగా తిరస్కరించిన ధీశాలి నేపథ్య గాయని ఎస్.జానకి అని అంతర్జాతీయ రికార్డుల గ్రహీత వంజా మాలతి నాయుడు అన్నారు. ఆమె పాటలు పాడడం వలన ఆమె పేరుతో తనకు గుర్తింపు లభించడం జరిగిందని, సంగీత ప్రపంచం ఉన్నంతకాలం ఆమె పాడిన భావోద్వేగ గీతాలు నిలిచిపోతాయని పేర్కొన్నారు. జానకమ్మ పాటలతో పయనిస్తున్న తమకు ఆమే ఆదర్శమని,ఆమె లేని లోటు పూడ్చలేనిదని గాయని కీర్తన కొనియాడారు. జానకి పాడిన సిరిమల్లె పూవా చిన్నారి చిలకమ్మా అనే పాటను కీర్తన ఈ సందర్భంగా పాడి వినిపించారు. జానకమ్మ పాటల్లోని మాధుర్యం చెప్పనలవి కాదని, అమృత ధారలు కురిపించే స్వరం ఆమెకే సొంతమని గాయని దేవమణి శ్లాఘించారు. చిన్న పాప దగ్గర నుంచి పండు ముసలి వరకు గల వివిధ గొంతులను అనుకరించగల వైవిధ్యం గల గాయని అని అన్నారు. నవరసాలను ఒలికించగల అరుదైన గళం జానకమ్మదని, పాత, కొత్త తరం గాయకులు, సంగీత దర్శకుల మన్నన పొందిన జానకమ్మ అశేష ప్రేక్షకాదరణ పొందిన గొప్ప గాయకురాలని గాయని స్నేహ నివాళులర్పించారు. గాయనిగా సౌత్ ఇండియన్ నైటింగేల్ గా పిలువబడే జానకమ్మ నేటి గాయనీమణులందరికీ మార్గదర్శకురాలని, సంగీత ప్రపంచానికి ఆమె చేసిన నిరుపమాన సేవలు మరువలేమని గాయని కల్యాణి అన్నారు.

## షాబాద్ ఆరు హత్యల కేసు..

**- కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్!**



- షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ పరారీ
- ఆత్మహత్య చేసుకోలేదని, రైలెక్కి పారిపోయాడని నిర్ధారించిన పోలీసులు
- నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు
- ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై సస్పెన్షన్
- పోక్సో కేసులో కక్ష పెంచుకునే ఈ ఘోరానికి పాల్పడినట్లు వెల్లడి

»2

## ఇరాన్ ప్రతీకార చర్యలు..

**అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హార్మూజ్ మూసివేత**



- మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా
- అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు
- జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన

»2

## మంత్రి "పొంగులేటి" ఇలాఖా లో బూజు పట్టిన సన్నబియ్యం సరఫరా..?

- బూజుపట్టిన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- మహమ్మదాపురం రేషన్ బియ్యంపై గ్రామస్థుల ఆందోళన
- నాణ్యతపై అధికారుల దృష్టి సారించాలని విజ్ఞప్తి



**నేటి శుభోదయ, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బూజు పట్టిన సన్నబియ్యం సరఫరా చేస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామపంచాయతీలో ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం నాణ్యతపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థుల కథనం ప్రకారం, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో తుట్టుబట్టిన, నాణ్యతలేని బియ్యం ఉందని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై రేషన్ డీలర్‌ను ప్రశ్నించగా, "పైనుంచి ఎలా వస్తే అలాగే పంపిణీ చేస్తున్నాం, మా చేతిలో ఏమీ లేదు" అని సమాధానం ఇచ్చినట్లు గ్రామస్థు లు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమై న సన్నబియ్యం అందిస్తున్నామని, మంచి నాణ్యతతో పంపిణీ ...

»2

## సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు..

**గుంటూరులో వైసీపీ నేత నాగార్జున యాదవ్ అరెస్ట్**



- వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్ట్
- గుంటూరులోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు
- సీఎం రేవంత్‌రెడ్డిపై టీవీ డిబేట్‌లో చేసిన వ్యాఖ్యలే కారణమని సమాచారం
- రేవంత్‌ను "జొమాటో డెలివరీ బాయ్" అంటూ తీవ్ర విమర్శలు
- ముందస్తు నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ

»2

# జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున ఓ లగ్జరీ కారు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన ఫెరారీ కారు అదుపుతప్పి ఓ అపార్ట్‌మెంట్ గేటును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే కారులో ఉన్నవారు దానిని అక్కడే వదిలేసి పరారయ్యారని అధికారులు తెలిపారు. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 5లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్స్ గేటును కారు ఢీకొట్టడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. సుమారు రూ. 3.50 కోట్లకు పైగా విలువ చేసే ఫెరారీ రోమా కారు ముందు భాగం కూడా నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్, అందులోని ఇతర వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మద్యం మత్తులో అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కారులో ఎంతమంది ఉన్నారనేది తెలుసుకునేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ధ్వంసమైన కారును టోయింగ్ వాహనం సహాయంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొన్ని రోజుల వ్యవధిలో జూబ్లీహిల్స్‌లో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. జూలై 9న రాత్రి, రోడ్ నంబర్ 10లో ప్రముఖ నటుడు ధర్మ ఇంటి కాంపౌండ్ వాల్‌ను ఓ ఎస్‌యూవీ ఢీకొట్టింది. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న కార్తీక్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పుడు మరో ఘటన జరగడంతో ఈ ప్రాంతంలో వరుస ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి.

## వనస్థలిపురంలో దారుణం..
# కత్తిపోట్లతో వ్యక్తి హత్య

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ వనస్థలిపురంలో దారుణం చోటుచేసుకుంది. పనామా కూడలి సమీపంలో గుర్తుతెలియని దుండగులు ఓ వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం రోడ్డు పక్కన రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వనస్థలిపురం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి శరీరంపై అనేక కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. అయితే, మృతుడు ఎవరనేది ఇంకా తెలియరాలేదు. అతని వివరాలను సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆధారాల కోసం సంఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

## మంత్రి "పొంగులేటి" ఇలాఖా లో
# బూజు పట్టిన సన్నబియ్యం సరఫరా..?

**మొదటిపేజీ తరువాయి..** జరుగుతోందని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని మహమ్మదాపురం గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. నాణ్యతలేని బియ్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే మహమ్మదాపురం గ్రామంలోని రేషన్ బియ్యాన్ని తనిఖీ చేసి, నాణ్యమైన బియ్యం ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.

# కళ్ల ముందే ఘోరం..
## - వియత్నాం బోటు ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షుల కథనం

**మొదటిపేజీ తరువాయి..** వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వారు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. కళ్ల ముందే మృత్యువును చూశామని, అసలు ప్రమాదం ఎలా జరిగిందో వివరించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం 1:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఫు క్విక్ ద్వీపానికి సమీపంలోని ఓ చిన్న ద్వీపం నుంచి బయల్దేరిన 300-400 మీటర్ల దూరంలోనే స్పీడ్‌బోట్ బోల్తా పడింది. "ప్రమాదం జరిగినప్పుడు తామంతా ఫొటోలు తీసుకుంటున్నాం. స్పందించేలోపే అంతా జరిగిపోయింది. అందరం ప్రాణభయంతో కేకలు వేశాం" అని ప్రాణాలతో బయటపడ్డ గుంటూరుకు చెందిన ఆశిష్ కుమార్ తెలిపారు. సముద్రంలోకి కొంత దూరం వెళ్లాక ఒక్కసారిగా ఓ పెద్ద కెరటం బోటును బలంగా తాకిందని తమిళనాడుకు చెందిన మురుగరాజ్ అనే బాధితుడు వివరించారు. ఆ దెబ్బకు బోటు కుడివైపునకు పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో ప్రయాణికులంతా ఒకరిపై ఒకరు పడిపోయారు. "బోటు వేగంగా మునిగిపోతుండటంతో ఎలాగోలా కిటికీలోంచి బయటపడి, బోటు రెయిలింగ్‌ను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాను" అని ఆయన తెలిపారు. భారీ కెరటాలు, బోటులో పరిమితికి మించి ప్రయాణికులు ఉండటం వల్లే క్షణాల్లో ఈ ఘోరం జరిగిందని మరో బాధితుడు నిర్మల్ కుమార్ అభిప్రాయపడ్డారు. ప్రమాద సమయంలో బోటులో 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు స్థానిక సిబ్బందితో కలిపి మొత్తం 36 మంది ఉన్నారు. వీరిలో 21 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ప్రమాదం జరిగిన 5 నిమిషాల్లోనే రెస్క్యూ బృందాలు అక్కడికి చేరుకున్నాయని బాధితులు తెలిపారు. మృతుల్లో 10 మంది తమిళనాడు, ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళకు చెందిన వారుగా గుర్తించారు.ప్రముఖ మొబైల్ ఫోన్ల సంస్థ 'లావా' తమ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల కోసం ఈ ట్రిప్‌ను ఏర్పాటు చేసింది. సేల్స్ టార్గెట్లు పూర్తి చేసిన వారికి బహుమతిగా ఈ విహారయాత్రను ప్రకటించింది. వియత్నాంలోని ఫు క్విక్ ద్వీపం అందమైన బీచ్‌లకు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతం. ఈ ఘటనపై లావా మొబైల్స్ సంస్థ స్పందించింది. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు కృషి చేస్తున్నామని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి.

# ఇరాన్ ప్రతీకార చర్యలు..
## - అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత

**మొదటిపేజీ తరువాయి..** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతి చర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

# సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు..
## - గుంటూరులో వైసీపీ నేత నాగార్జున యాదవ్ అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నాగార్జున యాదవ్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ పోలీసులు ఆదివారం గుంటూరుకు చేరుకున్నారు. నాగార్జున యాదవ్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం, తమ వివరాలను, అరెస్ట్ సమాచారాన్ని స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తెలియజేస్తామని చెప్పి ఆయన్ను తమతో తీసుకెళ్లారు. ఒక రాష్ట్రానికి చెందిన రాజకీయ నేతను, మరో రాష్ట్ర పోలీసులు వచ్చి అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.. ఇటీవల ఒక టీవీ ఛానల్ చర్చా కార్యక్రమంలో నాగార్జున యాదవ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డిని 'జొమాటో డెలివరీ బాయ్' అని సంబోధిస్తూ, ఆయన జీవోలను కూడా సరిగా చదవరని ఆరోపించారు. ఎమ్మెల్యేగా కూడా రేవంత్ సమర్థంగా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల కారణంగానే ఆయనపై కేసు నమోదై, అరెస్ట్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ కూడా నిర్ధారించింది.

# షాబాద్ ఆరు హత్యల కేసు..
## - కిరాతకుడు రాజ్‌కుమార్ ఆచూకీపై వీడని సస్పెన్స్!

**మొదటిపేజీ తరువాయి..** రంగారెడ్డి జిల్లా షాబాద్‌ను ఉలిక్కిపడేలా చేసిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ, పక్కా ప్రణాళికతోనే రైలెక్కి పారిపోయాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని పట్టుకునేందుకు సుమారు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఘోర హత్యాకాండకు పాల్పడిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి చనిపోతానని చెప్పడంతో అతను ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని మొదట భావించారు. అయితే, నందిగామ సమీపంలో నిందితుడి కారును, మొబైల్ సిగ్నల్‌ను పోలీసులు గుర్తించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, అతను కారును వదిలేసి నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు స్పష్టమైంది. దీంతో రైల్వే స్టేషన్‌లోని దృశ్యాలను విశ్లేషిస్తున్న పోలీసులు, అతను ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకునేందుకే రైలు మార్గాన్ని ఎంచుకున్నాడని తేల్చారు.

### పోలీసుల నిర్లక్ష్యమే కొంపముంచిందా?

ఈ దారుణానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గతంలో ఓ మైనర్ బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్టయిన రాజ్‌కుమార్, జైలు నుంచి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. 'మీ అంతు చూస్తా' అంటూ బాధితుల కుటుంబాన్ని బెదిరించాడు. ఈ విషయంపై వారు స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కన్నీరుమున్నీరవుతున్నారు. "అతడే భయపడుతున్నాడు. మీరేం కంగారు పడొద్దు" అని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ తేలిగ్గా తీసిపారేసినట్లు బాధితులు వాపోతున్నారు. వారి ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించని కారణంగానే శనివారం ఈ ఘోరం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడు మొదట బాలిక, ఆమె తల్లి, నానమ్మను దారుణంగా నరికి చంపి, ఆ తర్వాత తన భార్య, ఇద్దరు పిల్లలను కూడా హతమార్చాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిందితుడు ఏ రైలు ఎక్కాడు, ఎక్కడికి పారిపోయాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు..
# అనంతలోకాలకు గానకోకిల

- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు
- హెచ్‌డీ కోటె తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు
- మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు



**నేటి శుభోదయ, కర్ణాటక :** ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు. అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు కూడా లభించాయి. జానకి మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

# ఐక్యంగా పోరాడి గిరిజన హక్కులను సాధించుకుందాం

**- పోస్టర్లు ఆవిష్కరించిన ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బానోతు నాగేశ్వరరావు**



**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుచూ మహాసభల పోస్టర్లను రఘునాథపాలెం మండలం పంగిడి, మంగ్యా తండా గ్రామపంచాయతీలో ఆదివారం తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బానోతు నాగేశ్వరరావు, గిరిజన మండల నాయకులు రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఐక్యంగా పోరాడి గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విపలమయ్యన్నారు. గిరిజనులకు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ ను కచ్చితంగా అమలు చేయాలని ఆయన అన్నారు. గిరిజన సమాఖ్య పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నేటికీ సరైన పద్ధతుల్లో ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించవలసిన అవసరం ఉన్నప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం నిధులను కేటాయించడంలో శూన్యమన్నారు. గతంలో లబ్దిదారులకు మంజూరైన 216 కోట్ల రూపాయలు నేటికీ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉందని ఆయన తెలియజేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ అమలుకు నోచుకోలేదని, గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందనీ ఆయన మండిపడ్డారు. తెలంగాణ గిరిజన సమాఖ్య మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈ నెల 18 19 తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా గిరిజనులు అధిక సంఖ్య లో పాల్గొని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య మండల నాయకులు బోడా చిన్న నాయక్, గుగలోతు లచ్చిరాం, బానోతు రాజు, సిపిఐ సీనియర్ నాయకులు భూక్యా జామల, జరపల రామ, భూక్యరామ్ సింగ్, ధరావత్ సోమ, బానోతు లాల్ సింగ్ నాయక్, బానోతు రవి, గుగలోతు మూర్తి, జరపల విరు, జరపల మంగు తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు



**ఖమ్మం, పాలేరు, నేటి శుభోదయ :** కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్) సూపర్‌వైజర్ల అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు సూపర్‌వైజర్లుగా నియమితులైన వారికి ఈ సమావేశంలో 'ఎస్ ఐ ఆర్' ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన నాగ సీతారాములు హాజరై అవగాహన కల్పించగా, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొని నియమితులైన సూపర్‌వైజర్లకు దిశా నిర్దేశం చేశారు.

# రాష్ట్రంలో పరిపాలన 'చెత్త సినిమా'లా ఉంది : మాజీ మంత్రి పువ్వాడ

- రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి
- అశ్వాపురం బీఆర్ఎస్ కార్యాలయంలో రేవంత్ ప్రభుత్వంపై ధ్వజం
- కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందనే కుయుక్తులు
- లక్షలాది క్యూసెక్కుల గోదావరి జలాలు సముద్రం పాలు రైతాంగానికి దక్కని ఫలాలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పరిపాలన ఒక చెత్త సినిమాను తలపిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వాపురంలోని నూతన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కారుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ లో రైతుల సమస్యలకు పరిష్కారం ఏంటని అడిగితే ప్రతిపక్ష నాయకుల రక్తం పారిస్తామనడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్తపిపాసి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. "రైతులకు నీళ్లివ్వడానికి మా రక్తమే అడ్డమైతే ఆ రక్తాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. పాపం పండిన నాడు హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది" అని హెచ్చరించారు. ఎందరో ముఖ్యమంత్రులను చూశామని, కానీ ఇంతటి నోటిదూల ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదన్నారు.

**రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో**

మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసినా సీఎం రేవంత్ రెడ్డికి సోయి లేకపోవడం విచారకరమన్నారు. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీరు ప్రవహిస్తోందని, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చని గుర్తుచేశారు. మరో 100 రోజుల పాటు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుందని, రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. "మేము మంత్రిగా ఉన్నప్పుడు ఇదే మేడిగడ్డ నుండి భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్లు తెచ్చాం. అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం ఇప్పుడు లక్ష క్యూసెక్కులు కూడా లేకపోయినా మునిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం నీళ్లు వస్తే ఎక్కడ కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందో అని అనేక అబద్ధాలు చెప్పి దాన్ని పండబెడుతున్నారు" అని మండిపడ్డారు. మన పీకల మీద కడుతున్న పోలవరం పూర్తి అయితే భద్రాచలానికి ముప్పు వస్తుంది తప్ప, మేడిగడ్డ వల్ల కాదని స్పష్టం చేశారు.

**హామీల అమలు ఏమైంది?**

ఎన్నికల సమయంలో దేవుడి సాక్షిగా, భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి మీద ఆన అని చెప్పిన హామీలను రేవంత్ రెడ్డి గాలికొదిలేశారని పువ్వాడ విమర్శించారు. యూరియా దొరకడం లేదని రైతులు రోడ్డెక్కితే వారు అసలు రైతులే కాదనడం హాస్యాస్పదమన్నారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ ముచ్చటే గుర్తులేదన్నారు. గతంలో రైతుబంధు పెట్టుబడి సాయాన్ని కేవలం ఒకట్రెండు ఎకరాలకు మాత్రమే ఇచ్చి తర్వాత జాడే లేకుండా చేశారని దుయ్యబట్టారు. అత్తా కోడళ్లకు ఇస్తామన్న మహిళల డబ్బులు ఏమయ్యాయని, పినపాక నియోజకవర్గంలో ఎవరికైనా ఆ డబ్బులు అందుతున్నాయా అని ప్రశ్నించారు. నిరుద్యోగుల పట్ల జాబ్ క్యాలెండర్ మోసపూరితంగా మారిందని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ అందక విద్యార్థుల జీవితాలు దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్‌కు డిస్కమ్‌ల లింక్ పెట్టి దానిని ఎత్తివేయడానికి కుయుక్తులు పన్నుతున్నారని, తెలంగాణ రాకముందు కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు, బీఆర్ఎస్ హయాంలో అద్భుత విద్యుత్ సరఫరాను ప్రజలు గమనించారని గుర్తుచేశారు.


**అభివృద్ధి పడకేసింది**

బీఆర్ఎస్ హయాంలో పినపాక నియోజకవర్గంలో బీటీపీఎస్ ఫ్యాక్టరీ, మున్సిపల్ అభివృద్ధి, కలెక్టరేట్ల అభివృద్ధిని వేగవంతం చేశామని పువ్వాడ తెలిపారు. కానీ తాము దిగిపోయేటప్పుడు సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 30 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అక్కడే ఉన్నాయని, పాలమూరు ప్రాజెక్టు పరిస్థితి కూడా దారుణంగా తయారైందని ఎద్దేవా చేశారు. ఇక్కడి నీళ్లను ఇతర ప్రాంతాలకు తీసుకుపోవడానికి చూపిస్తున్న ఉత్సాహం స్థానిక చెరువులు నింపడానికి మంత్రులు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు.

**రాజీలేని పోరాటాలు చేస్తాం**

సింగరేణిలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై పార్టీ పరంగా పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పువ్వాడ అజయ్ కుమార్ వెల్లడించారు. కాంగ్రెస్ చేసే విమర్శలకు బీఆర్ఎస్ పార్టీ భయపడి ముడుచుకు కూర్చోదని, మరింత ఘాటుగా స్పందిస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.విలేకరుల సమావేశం అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం మాజీ లోక్‌సభ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వాపురం సెంటర్‌లోని తుళ్లూరి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ యార్లగడ్డ బలరాం మాతృమూర్తి దివంగత యార్లగడ్డ సువర్ణలత దశదిన (పెద్దకర్మ) కార్యక్రమానికి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ ముఖ్య శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ రహదారి 30 పై డీసీఎం వ్యాను ఢీకొని ఏడు పశువుల మృతి



**చింతూరు, నేటి శుభోదయ :** జాతీయ రహదారి 30 పై మండలంలోని సరివేల గ్రామం వద్ద శనివారం అర్ధరాత్రి డీసీఎం వ్యాన్ ఢీకొని ఏడు పశువులు అక్కడి కక్కడే మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డీసీఎం వ్యాను అతివేగంతో వెళ్లడంతో రోడ్డుపై పడుకున్న పశువుల ను ఢీకొన్నదని అందువల్ల పశువులు మృతి చెందాయని అన్నారు. ఢీకొన్న అనంతరం వాహనం ఆగకుండా వెళ్ళిపోయిందని తెలిపారు. సరివేల గ్రామానికి చెందిన ముర్రం లక్ష్మయ్య అనే రైతు కి చెందినవని, పశువులు చనిపోవడంతో తాను ఉపాధి కోల్పోయామన్నారు. చనిపోయిన ఏడు పశువుల విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డుపై పశువులు మృతి చెందాయని తెలుసుకున్న పోలీసు అధికారులు సరి వేల గ్రామం వెళ్లి మృతి చెందిన పశువులను పక్కకు తొలగించి రహదారి ని క్లియర్ చేశారు.

# దత్తాత్రేయ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



**హైదరాబాద్, నేటి శుభోదయ :** కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు. మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

# గవర్నర్ ను కలిసిన కాంగ్రెస్ నేత ముస్తఫా



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ గవర్నర్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎం డి ముస్తఫా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ వారికీ ఫ్రీ ఎడ్యుకేషన్, షాదిఖాన, కబారస్థాన్ కేంద్రం నుండి ముస్లిం మైనార్టీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన అందుకు సానుకూలంగా స్పందించారని ముస్తఫా తెలిపారు.

# ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం జరిగింది. ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఓ సెల్ఫోన్ టవర్ మరమ్మతుల కోసం కల్లూరు కు చెందిన కొంత మంది వచ్చి పనులు చేస్తున్నారు. ఆదివారం పనిలో భాగంగా ఈశ్వర్ అనే కార్మికుడు 11 కెవీ. లైన్ కు జంపర్లు కలిపేందుకు ఎల్సీ కోసం ఆన్లైన్ లో కోరారు. కానీ అనుమతులు రాకముందే జంపర్లు ను కలిపేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పని చేస్తుండుగా ప్రమాదవశాత్తు షాక్ కొట్టింది. అక్కడ నుంచి తొపుడు బండి పై పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే సహచరులు ఖమ్మం తరలించారు. ప్రస్తుతం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

## బిజెపి ఆధ్వర్యంలో 14వ వార్డులో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సదాశివపేట పట్టణంలోని 14వ వార్డులో పోలింగ్ బూత్ నెంబర్లు 168,169 పరిధిలోని ఓటర్ల కోసం బిజెపి పార్టీ 14 వార్డ్ కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి నాగరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు వార్డు కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి నాగరాజు మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతి ఓటరు తమ సంబంధిత బీఎల్ఓ (BLO) నుండి ఎస్ఐఆర్ (SIR) నమోదు ఫారాలను తీసుకుని, అవసరమైన వివరాలు పూర్తిగా నింపి వీలైనంత త్వరగా తిరిగి సమర్పించాలని సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉండేలా ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, ధార రాజేష్,ఉల్లిగడ్డల వరుణ్, ఉల్లిగడ్డల రాజా, బిజెపి నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో 26వ వార్డులో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
సదాశివపేట పట్టణంలోని 26వ వార్డులో పోలింగ్ బూత్ నెంబర్లు 105, 106 పరిధిలోని ఓటర్ల కోసం స్థానిక బసవేశ్వర దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ 26 వార్డ్ కౌన్సిలర్ అపర్ణ పాటిల్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటేల్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతి ఓటరు తమ సంబంధిత బీఎల్ఓ (BLO) నుండి ఎస్ఐఆర్ (SIR) నమోదు ఫారాలను తీసుకుని, అవసరమైన వివరాలు పూర్తిగా నింపి వీలైనంత త్వరగా తిరిగి సమర్పించాలని సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉండేలా ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్మిశెట్టి జయప్రకాశ్, బత్తుల అనిల్,brs నాయకులు సత్యనారాయణ, సుకుమార్,శేఖర్ ,విశ్వనాథం, సాబాదు వీరన్న, అభిషేక్ పాటిల్, సాయి రామ్, శ్రీ హరీష, విజసాయి నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఓలు స్వరూప రాణి మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు జవ్వాజి నటరాజ కుమారి సేవలు అభినందనీయం



**మధిర టౌన్, నేటి శుభోదయ**
విద్యారంగంలో విశిష్ట సేవలు అందించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసిన ప్రముఖ ఉపాధ్యాయురాలు జవ్వాజి నటరాజకుమారిని సేవలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం స్థానిక రిక్రియేషన్ క్లబ్ నందు ఉపాధ్యాయురాలు జవ్వాజి నటరాజకుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తదితరులు పాల్గొని ఉపాధ్యాయురాలు నటరాజకుమారిని ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి జవ్వాజి నటరాజకుమారి అంకితభావంతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,వారి ప్రతిభను వెలికితీసి విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు,సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడంలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె తీర్చిదిద్దిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో రాణిస్తూ ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని చాటుతున్నారని అన్నారు.పదవీ విరమణ అనంతరం కూడా ఆమె విద్యా, సామాజిక సేవలను కొనసాగిస్తూ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యం సోషలిజంతోనే సాధ్యం

### - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్, నేటి శుభోదయ :**
అందరికీ ఆరోగ్యం అందడం సోషలిజం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో ప్రజారోగ్యం – సోషలిజం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక సౌఖ్య స్థితి అని 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించిందన్నారు. సామాజిక ఆరోగ్యం అనేది ప్రయివేట్ వైద్యం ద్వారా సాధ్యం కాదని ఇప్పటి అనుభవాలు చెబుతున్నాయన్నారు. ఆసుపత్రుల సంఖ్య పెరగడం అంటే అనాగరికత పెరగడమే అని మహాత్మాగాంధీ చెప్పిన విషయం గుర్తుచేస్తూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చి స్పెషలిస్టులు, ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి తప్ప రోగాలు, రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ సమయంలో సోషలిస్టు దేశాల్లో మాత్రమే ప్రజలకు సరైన వైద్య సేవలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. పెట్టుబడి లాభాన్ని మాత్రమే కోరుకుంటుంది తప్ప సామాజిక బాధ్యత, భద్రతను పట్టించుకోదన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడం సామాజిక సమిష్టి బాధ్యతతో కూడిన ఆర్థిక ప్రణాళికా వ్యవస్థతో మాత్రమే సాధ్యమౌతుందన్నారు. సోషలిజం కల కాదని మానవత్వం, మనిషితత్వం వికసింపజేసే అనివార్యంగా మనుషులందరూ కలిసి సాధించుకోవలసిన ఉన్నత సమాజమని తెలిపారు. ప్రజాస్వామ్య దేశాలలో కూడా ఆరోగ్య కార్యకర్తలు ద్వారానే నేటికీ పల్స్ పోలియో వంటి టీకా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. క్యూబా, చైనా వంటి సోషలిస్టు దేశాల్లో కేరళ వంటి కమ్యూనిస్ట్ పాలనలో కోవిడ్ సమయంలో అందించిన వైద్య సేవలను ప్రపంచం గుర్తించిందన్నారు. ఆరోగ్యం సరుకుగా కాక హక్కుగా అందాలంటే ప్రభుత్వ వైద్యం బలపడాలని సూచించారు. అది సోషలిస్టు సమాజం అయితే ప్రజారోగ్యం కోసం పటిష్ఠమైన ప్రణాళికాబద్ధమైన చర్యలు, పథకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు వీరబాబు, బొప్పాల రమేష్, పి.వి.అప్పారావు, మురళీ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి క్యాంపు ఆనంద నిలయం బాయ్స్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి : పిడిఎస్ యు






**ఖమ్మం, నేటి శుభోదయ :**
పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంప్ ఆనంద నిలయం బాయ్స్ హాస్టల్ ను ఆదివారం సందర్శించడం జరిగింది . విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. సంక్షేమ హాస్టల్స్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ మాట్లాడారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సరిగా గదులు లేక ఫ్యాన్లు లేక కరెంటు లేక మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏమి పట్టించుకోకుండా సమస్యల మీద స్పందించకుండా ఉన్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది. హాస్టల్లో వర్షం వస్తే తడుచుకుంటూ విద్యార్థులు నిద్రపోతున్న పరిస్థితి కనపడుతుంది. పై పెచ్చులు లేచి విద్యార్థుల మీద పడితే తలకాయలు పలికే ప్రమాదం ఉందని వారు అన్నారు. సంక్షేమ హాస్టల్స్ కి నిధులు విడుదల చేయకుండా ఉంటున్నారు. జిల్లా అధికారులు కావచ్చు జిల్లా కలెక్టర్ కావచ్చు హాస్టల్స్ సందర్శించకుండా ఆఫీసులకే పరిమితమైన స్థితి ఖమ్మం జిల్లాలో ఉంది. ఇప్పటికైనా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ సందర్శించాలని కోరారు. సంక్షేమ హాస్టల్స్ సందర్శించాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. విద్యారంగానికి ఎక్కువ శాతం బడ్జెట్ ఇవ్వాలి. రేవంత్ రెడ్డి ఖమ్మం మధిర నియోజక వర్గంలోని చింతకాని మండలం కేంద్రంలో బహిరంగ సభలో విద్యారంగానికి ఎలాంటి హామీ ఇవ్వకుండా విద్యను దూరం చేసే ఆలోచనతో విద్యార్థులను మోసం చేసి వెళ్ళిపోయాడు. ఇప్పటికైనా విద్యారంగం సమస్యను పరిష్కరించి మూసివేస్తున్న స్కూల్ ను తెరిపించాలని డిమాండ్ చేస్తున్న లేని పక్షంలో పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, నరసింహ, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు చేయూతే ట్రస్ట్ లక్ష్యం - ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ప్రతిభగల నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసానికి చేయూతనివ్వడమే పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ట్రస్ట్ కృషి చేస్తున్నదని పుల్లయ్య తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ఆకుల నూహిత సాయి బియస్సి నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. నూహిత సాయి తల్లి అనురాధ ఇండ్లలో పనిచేసుకుంటూ కుమార్తెను చదివిస్తుంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందించాలని ట్రస్ట్ ను సంప్రదించినట్లు పుల్లయ్య తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఆకుల నూహిత సాయి విద్యాభ్యాసం కోసం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో కుంచకూరి సతీష్, ఝాన్సీ దంపతుల సౌజన్యంతో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థుల విద్యాభ్యాసం పేదరికంతో ఆగిపోకుండా ఉండేందుకు ట్రస్ట్ సహకారం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలని తెలిపారు. సహాయం పొందిన వారు భవిష్యత్తులో తమ వంతుగా ఇతరులకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక –వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుంచకూరి సతీష్, ఝాన్సీ కుమారి, పోష్య సాయి, విశ్రాంత ఉపాధ్యాయులు అబ్దుల్ షరీఫ్, విద్యార్థిని తల్లి అనురాధ పాల్గొన్నారు.

## ఇద్దరు బైక్ దొంగలను అరెస్ట్ చేసిన ఉప్పల్ పోలీసులు



**ఉప్పల్, నేటి శుభోదయ :**
లాప్ టాప్ టెక్నీషియన్ గా పనిచేస్తూ ఆదాయం సరిపోక మరో స్నేహితుడి తో కలిసి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని హైదరాబాద్ ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల లోకి వెళితే...నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామానికి చెందిన షేక్ అవైజ్ (20) సికింద్రాబాద్ సిటీసీ లో లాప్టాప్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. కాగా ఆదాయం సరిపోకపోవడం తో తన చిన్ననాటి స్నేహితుడు అయిన ఫర్హాన్ ఖురేషి (21) తో కలిసి ఇళ్ళ ముందు, రోడ్ ల పక్కన పార్క్ చేసిన బైక్ లను చోరీ చేసి వాటిని అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు. శనివారం రోజు రాత్రి ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద తనిఖీలు చేస్తుండగా వీరిద్దరి పై అనుమానంతో అదుపు లోకి తీసుకుని ప్రశ్నించడం తో చోరీ విషయం బయటపడిందనీ, నాలుగు లక్షల విలువ చేసే ఆరు బైక్ లను స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించినట్లుఉప్పల్ సీఐ వై. రామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో డెటెక్టివ్ ఇనస్పెక్టర్ డి. రవి కుమార్, డి ఎస్ఐ రజనీకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి



**మధిర, నేటి శుభోదయ :** మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.10 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర పట్టణానికి చెందిన లబ్ధిదారులకు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రతి అర్హుడికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు, బాణావత్ వెంకటరమణ నాయక్, బెజ్జం రాజు, ధార నాగార్జున, బొల్లెద్దు విజయకుమారి, డివిజన్ కమిటీ అధ్యక్షులు షేక్ జహంగీర్, సామినేని రామనాథం, నకిరికంటి గోవింద్, కోట దేవిడ్, మోదుగు బాబు, ఎస్.కే. రబ్బాని, షేక్ గౌసుద్దీన్, సజ్జా ప్రసాద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుకునూర్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### -హాజరైన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**కుకునూర్ పల్లి, నేటి శుభోదయ :** కుకునూర్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందూరి అయిలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డ్, గజ్వేల్ మరియు కొండపాక మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాగం వెంకట్, చిన్న కిష్టాపూర్ సంతోష్ రెడ్డి, కొనయపల్లి సర్పంచ్ మంజుల రాములు, మంగోల్ ఉపసర్పంచ్ రవి, పిటి వెంకటాపూర్ ఉపసర్పంచ్ కరుణాకర్, వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి పెద్దపీట

### -నిమ్స్ వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఎల్వోసీ అందజేత



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని,అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని కార్యాలయంలో ఆదివారం ఎల్వోసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు.నగరంలోని ఆటో నగర్ కు చెందిన మూడున్నరేళ్ల బాలిక ఉమ్మే కుర్సుం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు.దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు.ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు...హైదరాబాదులోని బీబీనగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు,అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి,పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు.132 మంది ప్రొఫెసర్లు,133 మంది సీనియర్ డాక్టర్లు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.కావున నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి రాక్‌బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ ఎంపీ మధుయాష్కీ



**కూకట్పల్లి, నేటి శుభోదయ :** హైదరాబాద్ లో ఆగస్టు 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రాక్‌బాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా రాక్‌బాల్ ఫెడరేషన్ సౌత్ ఇండియా మరియు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులు మాజీ ఎంపీ మధుయాష్కీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మధుయాష్కీ ఆహ్వానాన్ని సంతోషంగా స్వీకరించి, కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. అలాగే రాక్‌బాల్ క్రీడ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.సమావేశంలో రాక్‌బాల్ ఫెడరేషన్ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ సునీల్, సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కామేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ, తెలంగాణలో జాతీయ స్థాయి రాక్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. యువ క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించి దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన నందిపేట్ గ్రామపంచాయతీ




**నిజామాబాద్, నేటి శుభోదయ :** నందిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో దీర్ఘకాలంగా ఇబ్బందిగా మారిన రోడ్డు గుంతలను పూడ్చే పనిని గ్రామపంచాయతీ చేపట్టింది.వర్షాలు,రవాణా వాహనాల రాకపోకల వల్ల ఏర్పడిన గుంతలతో స్థానికులు,వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్య చేపట్టారు.జెసిబి,ట్రాక్టర్ల సహాయంతో గ్రామంలోని ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను కంకర,మట్టితో పూడ్చి,రోడ్డు మరమ్మతు పనులు వేగంగా చేపడుతున్నారు.ఈ పనులను గ్రామపంచాయతీ సిబ్బంది,కూలీలు స్వయంగా పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.దీనితో స్థానికులకు,వ్యాపారులకు,వాహనదారులకు రాకపోకలు సులభతరం కానున్నాయి,ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా తగ్గనుంది.గ్రామపంచాయతీ చేపట్టిన ఈ చొరవను స్థానికులు ఆహ్వానిస్తూ,ఇలాంటి అభివృద్ధి పనులు మరిన్ని చేపట్టాలని కోరుతున్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో కేజీ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణించవద్దు -మధిర రూరల్ సీఐడి. మధు




**మధిర, నేటి శుభోదయ :** ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు పనులు జరుగుతున్న నేపథ్యంలో కేజీ వీల్స్ తో రోడ్లపై ప్రయాణించవద్దని మధిర రూరల్ సీఐ డి. మధు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూవరి పొలాల్లో దమ్ము పనులకు ఉపయోగించే ట్రాక్టర్లకు అమర్చే కేజీ వీల్స్ తో గ్రామీణ రహదారులు లేదా ప్రధాన రహదారులపై ప్రయాణించడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ ప్రజా ఆస్తికి నష్టం కలగడమే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.అందువల్ల రైతులు ఒక పొలం నుంచి మరో పొలానికి లేదా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే సమయంలో కేజీ వీల్స్‌ను రహదారులపై నడపకుండా, వాటిని ఎత్తుకొని లేదా తగిన వాహనంలో తరలించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి కేజీ వీల్స్‌తో రహదారులపై ప్రయాణించి రహదారులను దెబ్బతీసే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతు సోదరులందరూ పోలీసు శాఖకు సహకరించి ప్రజా ఆస్తులను పరిరక్షించాలని, రహదారులను సురక్షితంగా ఉంచాలని ఆయన కోరారు.

## మొక్కలు నాటడం కాదు.. సంరక్షణ కూడా అందరి బాధ్యత -ఎమ్మెల్యే మల్లారెడ్డి



**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని కౌకూర్‌లోని విల్లా స్ప్రింగ్స్‌లో ఆదివారం నిర్వహించిన వనమహోత్సవం మొక్కల నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించి పెంచితేనే వనమహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో కాలనీవాసులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి కాలనీలో నిర్వహిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు నిక్సన్ నథన్, పాపిరెడ్డి, దీప, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతిరావు, విజయ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, హనుమాన్ చారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే



**షాద్నగర్, నేటి శుభోదయ :** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో అలాగే తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమార స్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం,గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్,నవీన్ చారి, చిలకమ్మరి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రమేష్,శివకుమార్ గౌడ్,కొండా శ్రీను,జగన్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,సురేష్, గాని,తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురంతండా లో ముత్యాలమ్మ వేడుకలు



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం ముత్యాలమ్మ పండగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రభలు కట్టారు. మేళతాళాలతో ప్రదర్శన నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి..మొక్కులు చెల్లించుకున్నారు. బంధువులు, కుటుంబ సభ్యుల రాక తండాలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మంగాపురం తండా సర్పంచ్ ఢీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మృత్సపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై పారా లీగల్ వాలంటీర్ సర్వే



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
స్థానిక సమస్యల పై పారా లీగల్ వాలంటీర్స్ సర్వే చేపట్టారు. మండలం లోని తిరుమలాపురం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్స్ ఇంటింటా సర్వే చేపట్టారు. పెన్షన్స్; రేషన్ కార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులు అందుతున్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో బృందం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో మహిళ సంఘం భవనం. బస్టాండ్ ఇతరత్రా సమస్యల పై స్థానికులు టీమ్కు దరఖాస్తులు అందించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై స్థానిక సర్పంచ్ కమదన ప్రవీణ్ ను కలిసి వివరించారు. కనీస మౌళిక వసతులు గురించి వివరాలు సేకరించారు. ఈసందర్భంగా టీమ్ ప్రతినిధి కొలిపాక నాగమణి మాట్లాడారు.... ప్రజలు న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు గ్రామంలో క్షేత స్థాయి పర్యటన చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ ప్రవీణ్ సహాకారం అందించారనీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ యం.నాగమణి, పి.సుశీల, నాగేంద్ర, పద్మావతి, కె.నాగేంద్ర, ఉదయ్, నాగలక్ష్మి , రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్ లో కూచిపూడి నృత్య ప్రదర్శన అదుర్స్-ఎస్ వెంకటేష్.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :**
కాటేదాన్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయ బీరలింగేశ్వర కళ్యాణమండపం బాబుల్ రెడ్డి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్న అమృత కళాక్షేత్రం అధ్యక్షులు వంగ శ్రీనాథ్ బాబు గౌడ్,కూచిపూడి కళాక్షేత్రం నృత్యా ప్రదర్శన గురువు అమృత పావని గౌడ్ ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యం ప్రదర్శన చూడనికి విచ్చేసిన తల్లి దండ్రులకు కనులకు విందుగా కనిపించిందన్నారు.అనంతరం కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ..అమృత కళాక్షేత్రం దాదాపుగా రెండు దశాబ్దాల క్రితం అంటే 20 సంవత్సరాల ముందు స్థాపించబడిన భారతీయ సంప్రదాయ నృత్య కల అయిన కూచిపూడిని పరిరక్షించడం,ప్రచారం ద్వారా భావితరాలకు అందించడం అమృత కళాక్షేత్రం సంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు.అమృత కళాక్షేత్రం విద్యార్థులు వారణాసి(కాశి) జైపూర్ (రాజస్థాన్),ఉత్తర కాశీ,కోల్ కత్త,మధ్యప్రదేశ్ నాగ్ పూర్ అలాగే శ్రీశైలం,యాదాద్రి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన విశేష ప్రశంసలు అమృత కళాక్షేత్రం విద్యార్థులు పొందారు.హైదరాబాదులో అమృత కళాక్షేత్రం శాఖ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తికాబోతున్న కాలంలో ఇకడి విద్యార్థులు కూడా అనేక ప్రముఖ దేవాలయలో,వినాయక మండపాలలో అదేవిధంగా దుర్గామాత మండపాలలో తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.ఇప్పటివరకు హైదరాబాద్ శాఖ ద్వారా 100 మందికి పైగా విద్యార్థులను ప్రతిభవంతులై కళాకారులుగా తీర్చిదిద్దారు.ఈ భారతీయ సంప్రదాయ నృత్య కళా వైభవాన్ని మరింత విస్తరింపజేయాలనే సంకల్పంతో చేస్తున్న కృషి,అమృత కళాక్షేత్రం ద్వారా మరింత విస్తరింపజేయాలనీ మును ముందు యావత్ భారతదేశం కాకుండా ప్రపంచ దేశాలకు నుండి అమృత కలక్షత్రానికి మంచి గుర్తింపు రావాలని కోరారు.కార్యక్రమంలోసంతు గౌడ్ తో పాటు అక్యాం శ్రీనాథ్,శ్రీశైలం,పూజారి శివ, శేఖర్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**నిజామాబాద్, నేటి శుభోదయ :**
జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.రాజశ్రీ ఆదివారం నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,రికార్డుల నిర్వహణ,మందుల నిల్వ,ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్ పనితీరు,వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రిజిస్టర్లు,రోగుల నమోదు వివరాలు,ఔషధాల నిల్వ,టీకాల భద్రత,కోల్డ్ చైన్ నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని,ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు.రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు నవీకరించాలని,ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం నందిపేటలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వేను జిల్లా వైద్యాధికారి పరిశీలించారు.సర్వే నిర్వహణ తీరు,నమోదవుతున్న వివరాలు,ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి,నిబంధనల మేరకు పారదర్శకంగా,సమర్థవంతంగా సర్వేను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే నిర్వహించాలని,అవసరమైన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.

## సింగరేణి భరోసా యాత్ర ను విజయంతం చేయండి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
సింగరేణి భరోసా యాత్ర ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు... సింగరేణి కార్మికుల భవిష్యత్ కోసం వారి భద్రత కోసం భరోసా కల్పించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సోమవారం కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్రావు లు చేపట్టిన భరోసా యాత్ర కు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఉదయం 7 గంటలకు నాయకన గూడెం టోల్ గేట్ వద్ద వారి కి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున రావా సూచించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ, భద్రత పారదర్శక పరిపాలన, బొగ్గు పరిశ్రమ అభివృద్ధి తెలంగాణ ప్రజలు ఆకాంక్ష అన్నారు. కార్మికుల కు అండగా నిలుస్తూ వారి సమస్యల



పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. సింగరేణి బలోపేతం కోసం సాగే ఈ యాత్రలో ప్రతీ ఒక్కరూ కదలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయుకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :** 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు షేక్.రంజాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో 57 ని అమలు చేస్తూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని, పెండింగ్ బిల్లులు లేకుండా చెల్లిస్తామని, డిఏలు పెండింగ్ లేకుండా చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని, ఉద్యోగులకు సమగ్ర ఆరోగ్య కార్డుల ద్వారా వైద్యం అందిస్తామని




మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కరించుకుంటే ఉద్యమించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, కోశాధికారి వల్లంకొండ.రాంబాబు, జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్,పినపాక.సురేష్, ధర్మసోత్.నాగేశ్వరరావు,గుగులోత్ రామకృష్ణ, షేక్.ఉద్దండ్ షరీఫ్, పెంట్యాల.ప్రశాంతి, నారపోగు.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంటిమామిడిలో 'శివ శంకర ఫిల్లింగ్ స్టేషన్' ప్రారంభం

### - ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్





**ములుగు, నేటి శుభోదయ :**
సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామ పరిధిలోని తునికి బొల్లారం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'శివ శంకర ఫిల్లింగ్ స్టేషన్' (పెట్రోల్ బంక్) ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) బండ ప్రకాష్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ఈ ఫిల్లింగ్ స్టేషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నిర్వాహకులు శ్రీరామ్ నర్సింలు ముదిరాజ్, శ్రీరామ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ బంకును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరసమైన, నిర్దిష్టమైన ధరలకే స్వచ్ఛమైన హిందూస్తాన్ పెట్రోలియం ఇంధనాన్ని స్థానిక ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. వంటిమామిడితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నిధి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నూతన కార్యాలయ పూజా కార్యక్రమం



**ఖమ్మం, నేటి శుభోదయ :** గ్రామీణ ప్రాంతాల యువతను సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నిధి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రైనింగ్ వ్యవస్థాపకుడు చైర్మన్ అండ్ పౌండర్ శ్రీ రామోజీ ఉప్పల చారి మరో ముందడుగు వేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని టిటిడీసీ ఎదురుగా నూతన హంగులతో, ఆధునిక సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన నిధి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆదివారం పూజా కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది నిరుద్యోగులను సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఉప్పలచారి మరో నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఖమ్మంలో టీటీడీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేయనున్న సాఫ్ట్వేర్ ట్రైనింగ్ న్యూస్ ట్యూషన్ సెంటర్ పూజకార్యక్రమానికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యాసంస్థల నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామోజీ ఉప్పల చారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడేందుకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిస్తూ ఇప్పటికే అనేక మందిని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడేలా చేశామని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మరింత మెరుగైన శిక్షణ అందించి, భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సాఫ్ట్‌వేర్ నిపుణులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని కూనంనేని





**పాల్వంచ, నేటి శుభోదయ :**
పాల్వంచ పట్టణ ప్రజల దశాబ్దాల కష్టాలను, ఇబ్బందులను స్వయంగా గుర్తించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే పాల్వంచ పోలీస్ పెట్రోల్ బంక్ నుండి మణికంఠ బుక్ షాప్(బిసిఎం రోడ్ నుండి పాల్వంచ డివిజన్ మున్సిపల్ కార్యాలయం) వరకు సుమారు 300 మీటర్ల మేర అధ్వాన్నంగా మారిన రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనుల కోసం రూ. 38 లక్షల భారీ డీఎంఎఫ్‌టీ నిధులను ఆయన ప్రత్యేకంగా మంజూరు చేయించారు. నిధుల మంజూరు ప్రక్రియ నుండి పనుల రూపకల్పన వరకు ప్రతి దశలోనూ ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించి, ప్రజల ఇబ్బందులను తొలగించడమే ఏకైక లక్ష్యంగా ముందడుగు వేశారు. సాంకేతిక కారణాల వల్ల పనులు ప్రారంభంలో స్వల్ప జాప్యం జరిగినప్పటికీ, అధికారులతో నిరంతరం సమీక్షలు జరిపి పనులను పట్టాలెక్కించింది, ఇప్పుడు వాటిని ముమ్మరంగా సాగించేలా చేసింది కేవలం ఎమ్మెల్యే కూనంనేని చిత్తశుద్ధి మాత్రమే. స్థానిక ప్రజలకు అత్యుత్తమ సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతోనే ఈ ప్రాజెక్టును ఆయనే స్వయంగా మంజూరు చేయించారు, ఆయనే దగ్గరుండి పనులను వేగవంతం చేయిస్తున్నారు మరియు అతి త్వరలోనే పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే బాధ్యతను కూడా ఆయనే భుజానకెత్తుకున్నారు. ఈ అభివృద్ధి పనుల వెనుక కేవలం ఎమ్మెల్యే నిరంతర శ్రమ, నిబద్ధత మాత్రమే ఉన్నాయనేది అక్షర సత్యం. అభివృద్ధి అనేది ఒకరి ఒత్తిడి వల్లనో, అనాలోచిత మాటల వల్లనో జరిగేది కాదు; దానికి పక్కా ప్రణాళిక, నిధుల సాధన, ప్రజా సంక్షేమంపై నిజమైన తపన ఉండాలి, ఆ లక్షణాలు కూనంనేనిలో పుష్కలంగా ఉన్నాయి. కొంతమంది కేవలం మాటలకే పరిమితమై, జరుగుతున్న పనుల క్రెడిట్ కోసం తాపత్రయపడటం హాస్యాస్పదంగా మారింది. నిజమైన నాయకుడు ప్రజల పక్షాన నిలబడి పని చేసి చూపిస్తాడు తప్ప, అనవసర ప్రచారాలకు తావు ఇవ్వడనే విషయాన్ని ఇక్కడ జరుగుతున్న పనుల వేగమే నిరూపిస్తోంది. పనులను వేగవంతంగా పూర్తి చేసి, పాల్వంచ ప్రజల కష్టాలను శాశ్వతంగా తీర్చడమే ధ్యేయంగా ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో పనులు శరవేగంగా సాగుతుండటం పట్ల స్థానిక ప్రజలు పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంకల్పం కూనంనేనిది, సాధన కూనంనేనిది.. కాబట్టి ఈ విజయం కూడా నిస్సందేహంగా కూనంనేనిదేనని పాల్వంచ నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## మాజీ ఎంపీటీసీ దిద్దెల కిష్టమ్మ మృతితో విషాదం

### కిష్టమ్మ సేవలు చిరస్మరణీయం -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, నేటి శుభోదయ :**
కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీమతి దిద్దెల కిష్టమ్మ మృతి పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి చేరుకుని దివంగత నేతకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిష్టమ్మ గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి మృతి కాంగ్రెస్ పార్టీకి, గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు.దివంగత కిష్టమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీతో పాటు తాను వ్యక్తిగతంగా కూడా కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, తోమిదిరేకుల సర్పంచ్ బీసా కవిత కరుణాకర్ రెడ్డి, జ్యోతి విద్యా సంస్థల చైర్మన్ దిద్దెల రఘుపతి, బీసీ సెల్ అధ్యక్షుడు రావుల పెంటయ్య, ప్రకాష్ గౌడ్, పంది లింగం, గ్యార సురేష్, మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ, ఎం.డి. హకీమ్, డిప్యూటీ సర్పంచ్ సాపుర అమీర్‌తో పాటు రాజేందర్, ముత్యాలు, జంగయ్య, చంద్రయ్య, మల్లేష్, శ్రీశైలం, హజర్, ఖాజా ఫాసా, మల్లయ్య, రమేష్, సాబిదిన్, అరుణ తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.

## 52 ఏళ్ల తర్వాత ఒకేచోట కలిసిన 1974 బ్యాచ్ విద్యార్థులు



**ముత్తారం, నేటి శుభోదయ :** మంథని ప్రభుత్వ పాఠశాలలో 1974 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో ఆత్మీయంగా కలుసుకున్నారు.దాదాపు 52 ఏళ్ల తర్వాత ఒకేచోట సమావేశమైన వారు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల రోజుల్లోని మధురానుభూతులు,తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, సహచరులతో గడిపిన అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని ఆత్మీయంగా ముచ్చటించారు.ఇలాంటి సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని,ప్రతి ఏడాది ఇదే తరహాలో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పనకంటి చంద్రశేఖర్ దంపతులు, ధనుంజయ్ దంపతులు,రాధాకిషన్ దంపతులు,ప్రకాశరావు దంపతులు, ఐలి లింగమూర్తి,కొమ్ము నర్సయ్య దంపతులు,శ్రీహరి,తాటిపల్లి రాజన్న దంపతులు,శ్రీ మల్ల దేవేందర్ దంపతులు,గంగా రాధాకిషన్,అశోక్ వరహాల దంపతులు,సూర్యప్రకాశ్,కటిక శంకర్,మధుసూదన్,బోయిన్ రవీందర్, గట్టు సత్యనారాయణ దంపతులు, అశోక్ రావు,రాజేందర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని సందడి చేశారు.

## వైరా రిజర్వాయర్‌కు 550 క్యూసెక్కుల గోదావరి జలాల విడుదల

**వైరా, నేటి శుభోదయ :** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామ సమీపంలోని సాగర్ కాలువ ఎస్కేప్ లాకులను ఎత్తి వైరా రిజర్వాయర్‌కు 550 క్యూసెక్కుల గోదావరి జలాలను విడుదల చేసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మకు హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వైరా నియోజకవర్గ రైతులు ప్రతి సంవత్సరం సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల వ్యయంతో సీతారామ ప్రాజెక్టు ద్వారా రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణాన్ని చేపట్టిందన్నారు.గోదావరి జలాలను సాగర్ కాలువలోకి తీసుకువచ్చి, అక్కడి నుంచి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానించిన వాగుల ద్వారా నీటిని తరలించడం వల్ల వైరా రిజర్వాయర్‌కు పుష్కలంగా నీరు అందుతోందన్నారు. ఈ నీటితో వైరా ఆయకట్టు రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం లభిస్తుందని, రైతాంగానికి ఇకపై సాగునీటి కొరత సమస్య ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించడం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు హాజరై గోదావరి జలాల విడుదలను స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామి కావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం గ్రామపంచాయతీ పోలింగ్ బూత్‌లకు కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏల నియామకం

**ముత్తారం, నేటి శుభోదయ :** ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు పోలింగ్ బూత్‌లకు కాంగ్రెస్ పార్టీ తరపున బూత్ లెవల్ ఏజెంట్లను నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నియమించారు.271 వ పోలింగ్ బూత్ బిఎల్ఎ గా మేదరి శేఖర్ నేతృత్వంలో ధనలక్ష్మి ,అనుము సమ్మయ్య,నవీన్,గుడికందుల కుమార్ లు,272వ పోలింగ్ బూత్ కు కుక్కల చందు నేతృత్వంలో రాపెల్లి రామన్న, డా.శంకర్,బుచ్చం రావు, ఆకుల రాము లు,273 వ పోలింగ్ బూత్ కు తూటి రఫీ నేతృత్వంలో కోల విజయ్,డా.చారి, బాలసాని రాజ్ కుమార్,అమ్ము రవి లు,274 వ పోలింగ్ బూత్ కు అనుము గోపి నేతృత్వంలో నూనెటి కృష్ణ,కొండల్ రెడ్డి,అమ్ము వెంకటస్వామి,చల్ల శంకర్ లను నియమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.ఓటరు జాబితా పరిశీలన,కొత్త ఓటర్ల నమోదు,మార్పులు, చేర్పులు,తొలగింపుల ప్రక్రియలో బీఎల్‌ఏలు పార్టీ తరపున సమన్వయంతో పనిచేయనున్నట్లు నాయకులు తెలిపారు.

## ఓటు హక్కుతోనే మనం గౌరవించబడుతున్నం..



**మంథని, నేటి శుభోదయ :** దేశంలో ఈనాడు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు గౌరవించబడుతున్నారంటే అందుకు ఓటుహక్కు కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఓటరు నమోదు ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమంలో బాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు ఓటు లేకపోతే ఇంకా 78ఏండ్లు అయినా మనుషులుగా చూడరనేది ప్రస్తుతం స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల్లో అవమానం, కన్నీరు, ఆకలి ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. సర్ కార్యక్రమం నియోజకవర్గంలో నత్తనడకనే సాగుతుందని, అధికారుల లెక్కల ప్రకారం కేవలం 25నుంచి 30శాతం వరకే ఫాంలు నింపినట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా బలహీనవర్గాల ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటు లేకపోతే మన వాడకు వచ్చే వారు ఉండదని, మన ముఖాలు చూసేవారు ఉండరనేది గమనించాలన్నారు. ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని కొట్లాడినట్లు, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెహ్రూ, గాంధీలు డబ్బులు, ఆస్తులు, చదువు, ఇన్‌కం టాక్స్ కట్టే వాళ్లకు మాత్రమే ఓటు ఉండాలంటే ఇంకా వందేళ్ల అయినా మా వర్గాలకు ఆపరిస్థితి ఉండదని, అందుకే దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని మన ఆ హక్కు సాధించి మనకుకల్పించారని ఆయన వివరించారు. ఓటు హక్కు ఉంది కనుకనే ఈనాడు మన దళితవాడకు పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని ఆయన అన్నారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని, దేశంలో అణగారిన వర్గాలు ఇంకా ఆకలితో ఉండటానికి కారణమైన పాలకులకు మేం కనబడాలంటే మాకు ఓటు ఉండాలనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ అయిన బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఒక్క ఓటు మిస్ కాకుండా నమోదు చేసే బాధ్యత తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమనగల్ టిడబ్ల్యూజే బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, ప్రధాన కార్యదర్శి నరేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వవలసిన అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం నాన్చివేస్తుందని అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు . జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులలో కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే పనిచేస్తున్నాయని గతంలో కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం హెల్త్ కార్డులు ఉపయోగపడేదని ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు వైద్యం అందడం లేదని వారన్నారు. జర్నలిస్టులకు ఇవ్వవలసిన ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వలేదని వెంటనే జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపి వారికి న్యాయమైన సమస్యలపై పరిష్కారం చూపాలని సందర్భంగా వారు తెలిపారు.జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 13న సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆమనగల్ బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై పాదయాత్ర చేసిన నేతలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) సారధ్యంలో ఖమ్మంలోని వాకర్స్ పారడైజ్ (జలాంజనేయ స్వామి ఆలయం) నుండి ముదిగొండ లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని, 20 మందితో 12 కిలోమీటర్లు పాదయాత్ర ద్వారా ప్రయాణం చేసి దర్శనం చేసుకున్నారు. ఈ పాదయాత్రలో గ్రానైట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కే గోపాలరావు, పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రత్నకుమార్, విజయ్ అమృత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాస్, లింగం సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నరసింహారావు, పంచాయతీరాజ్ మాసపత్రిక ఉప సంపాదకులు కేవీ రమణ ,వేణుమాధవ్, వి బిక్షం, బత్తుల వెంకటేశ్వర్లు, వై నాగేశ్వరరావు, సీతారామయ్య, శ్రీనివాస్ రెడ్డి, భాగం శేషగిరి, నరసయ్య, కే రాము, టి చంద్రశేఖర్ రెడ్డి, తాత రాఘవయ్య, హుస్సేన్ తాళ్లూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర బృందంఅక్కడికి చేరుకోగానే ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య, ఝాన్సీ రాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేందర్, సువర్ణాపురం సర్పంచ్ నాజరయ్య పాదయాత్రగా విచ్చేసిన బృందానికి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించారు.

## సర్ సహాయ కేంద్రాలను సందర్శించిన
### -బిజెపి సీనియర్ నాయకులు



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** ఓటర్ల జాబితా పారదర్శకత, కచ్చితత్వం కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు నియమించే బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) చాలా కీలకపాత్ర పోషించాలని బిజేపి రాష్ట్ర సినియర్ నాయకులు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ ఖిల్లా వరంగల్ బిజెపి సీనియర్ నాయకులు ఇనుముల అరుణ్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని బిజెపి సహాయ కేంద్రాలను బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డా,,వన్నాల వెంకటరమణ, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,స్థానిక ప్రజాప్రతినిధులు సందర్శించి పరిశీలిస్తున్నారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా ఈ తనిఖీలు కొనసాగాయి..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి బిఎల్ఏల వృత్తి ఏ విధంగా చేయాలి.బి ఎల్ఓ లకి సడ్మిట్ చేసి ఏ విధంగా అప్లోడ్ చేయాలని పార్టీ బిఎల్ఏలకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి ఎన్యూమరేషన్ ఫారాలను నింపి వాటిగురించి వివరణ చేసారు.ఈ కార్యక్రమాలో జిల్లా ప్రధానకార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా కార్యదర్శి, మిట్టపెల్లి కపిల్, మీడియా కన్వినర్ అంకాల జనార్ధన్, ఎల్లబోయిన చంద్రమోహన్, తోటకూరి రాజేశ్వరి, రేపల్లె స్వర్ణజ, కాలువ మహేష్, బూత్ అధ్యక్షులు కంద్రాతి సీను, బోళ్ల రమేష్, ఇనుముల రాజు, మూర్తి, గొట్టం శ్రవణ్, భైరబోయిన అనిల్, అప్పాల నగేష్, ఇనుముల సతీష్, వేల్పుల నందు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు పోరాటాలే మార్గం
### -పాదయాత్ర చేపట్టిన అంగన్వాడీ లు




**భద్రాచలం, నేటి శుభోదయ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ చాలీ చాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడీ లు పోరుబాట పట్టారు. తమ సమస్యలు పరిష్కారం కు పోరాటమే మార్గం అంటూ నినదించారు. భద్రాచలం నుండి కొత్తగూడెం వరకు రెండు రోజుల పాటు పాదయాత్ర చేస్తూ ప్రభుత్వానికి తమ నిరశన ను వినిపించనున్నారు. తమ పట్ల ప్రభుత్వ వైఖరి ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధ సంఘమైనఅంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటీయూసీ ) ఆధ్వర్యం లో అంగన్వాడీ లు ఆదివారం భద్రాచలం నుండి పాదయాత్ర ప్రారంభించారు. అంగన్వాడీల హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలే శరణ్యమని సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె . సాబీర్ పాషా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అరుణ, గోనె మణి అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ చాలీచాలని వేతనాలు ఇస్తూ, అంగన్వాడీ ల పై మోయలేని పనిభారాన్ని మోపుతున్నదని విమర్శించారు. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వం బానిసలుగా చూస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేసి సచివాలయాన్ని ముట్టడిస్తామని పాషా హెచ్చరించారు.ఈ సందర్భంగా మన్యం వీరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంగన్వాడీల సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని పలువురు వక్తలు మండిపడ్డారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్వాడీలపై సంబంధం లేని అదనపు విధులను మోపడం వెట్టిచాకిరీ చేయించడమేనన్నారు. ఒకవైపు చాలీచాలని వేతనాలు, మరోవైపు అధిక పనిభారంతో అంగన్వాడీల జీవితాలను ప్రభుత్వం దుర్భరంగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పోరాటానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులు ప్రకటించారు. హక్కులు సాధించే వరకు ఉద్యమ జెండాను దించేది లేదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే వేలాది మంది అంగన్వాడీలతో సచివాలయాన్ని ముట్టడించి తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. ఐసిడిఎస్ కు సరిపడా బడ్జెట్ కేటాయించాలని నెలకు 18 వేల వేతన హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బిఎల్ఓ విధుల నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల ఐక్యత, పోరాట స్ఫూర్తితో పాదయాత్ర ఉత్సాహభరితంగా కొనసాగింది. సారపాకలో ఐటిసి కార్మిక సంఘాల నాయకులు హరిప్రసాద్, పోటు రంగారావు, నాగభూషణం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. రెండవ రోజు పాదయాత్ర సోమవారం జగన్నాధపురం లోని పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి ప్రారంభమై కలెక్టరేట్ వరకు సాగనుంది. కలెక్టరేట్ ఎదుట వందలాదిమంది అంగన్వాడీలు అంగన్వాడీ వర్కర్లతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మాడ గణేష్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి కార్యదర్శి నందూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సీతామహాలక్షి , ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు సింగు నరసింహారావు, నరాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తున్న
### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, నేటి శుభోదయ :** డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని, పచ్చని పంట పొలాల మధ్య చెత్త కంపును ఏర్పాటు సబబు కాదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ డంపింగ్ గాడ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కొడిచెర్ల, కొడిచెర్ల తాండ, ఖాజాగూడ తండాలలో పర్యటించి డంపింగ్ యార్డ్ వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ... ఓడిన ఎమ్మెల్యే ప్రజల మధ్య తిరుగుతూ ఉంటే గెలుపొందిన ఎమ్మెల్యే మాత్రం ఎక్కడున్నాడో మీరే చెప్పాలని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కావాలని అడిగితే చెంత కంపునూ తెస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించమంటే డంపింగ్ యార్డ్ ను మా నెత్తిన గుదిబండగా మోపుతున్నారని వాపోయారు. రాజకీయాలు చేయడానికి మేము రాలేదని డంపింగ్ యార్డ్ వాళ్ళ జరిగే నష్టాలు మాత్రమే చెప్పేందుకు వచ్చామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రాదు రానివ్వమని చెప్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జీవో నెంబర్ 641 ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే విడుదల చేసిందని చెప్పారు. మనమంతా మేల్కొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించాల్సింది పోయి కనీసం వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మాకు మద్దతు తెలుపకుండా ఇంట్లో కూర్చుని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు వడ్డే బాలయ్య, మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, మోహన్ నాయక్, రెడ్యానాయక్, దయ్యాల మల్లయ్య, దన్నాడ జంగయ్య యాదవ్, కళ్లెం నరసింహారెడ్డి, కుమ్మరిగూడెం పాండు, బాబు రాజ్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చా నాయక్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, వడ్డే మల్లేష్, వడ్డే మహేష్, గుని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి లో (సర్) వేగంగా పూర్తి చేయాలి ఎమ్మార్వో
### -తలకొండపల్లి మండలలో (ఎస్ ఐ ఆర్ )వేగవంతం చెయ్యాలి తాసిల్దార్ రమేష్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రామపంచాయతీలోని ఐదు బూతులలోని ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం జరుగుతుంది.తలకొండపల్లి మండలం కేంద్రంలో 18వ బూతు,19వ బూతు, 21వ బూతు,22వ బూతు,ఉన్న ఓటర్ జాబితా ఉన్నవాళ్లు తొందరగా ఎస్,ఐ,ఆర్, ఓటర్ నమోదు ప్రక్రియను తొందరగా పరిశీలన జరుగుతుందని తలకొండపల్లి మండల్ రెవిన్యూ తాసిల్దార్,రమేష్,ఆధ్వర్యంలో ఓటర్ జాబితా సవరణ మరియు కొత్త ఓటర్ల నమోదు వివరాలు ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకుంటున్నామని తెలిపారు, దాదాపుగా తలకొండపల్లి మండల కేంద్రంలో 45 శాతం పూర్తి అయ్యిందని తెలపడం జరిగింది. ప్రతి పౌరుడు పౌరుడు పురుగులు ఓటర్ జాబితాలో తప్పనిసరిగా ఉండేలా ప్రజలు అప్రమత్తంగా వివరించాలని కోరారు వివరాలు మార్పులు చేర్పులు తొలగింపులు ఉంటే వెంటనే బిఏలను సంప్రదించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్ధించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సహకరించి ఓటర్ జాబితాలను పూర్తిస్థాయిలో సవీకరించి ఎవ్వరికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటున్నామని ఆర్ ఐ శ్రవణ్,తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు బి ఎల్ ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 50 ఏళ్ల తర్వాత కలిసిన చిన్ననాటి నేస్తాలు..

### -పదో తరగతి గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో MLA చింత ప్రభాకర్




**సంగారెడ్డి, నేటి శుభోదయ :** కాలం పరుగులు తీసింది.. జీవితాలు మారాయి.. బాధ్యతలు పెరిగాయి.. ఎవరి దారిలో వారు సాగిపోయారు. కానీ 50 ఏళ్ల క్రితం పాఠశాల గదుల్లో చిగురించిన స్నేహం మాత్రం చెక్కుచెదరలేదు. అర్థ శతాబ్దం తర్వాత చిన్ననాటి నేస్తాలంతా ఒక్కచోట చేరడంతో మల్కాపూర్ శివారులో ఆత్మీయత వెల్లివిరిసింది.సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1975–76 SSC బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం అపూర్వ జ్ఞాపకాలకు వేదికైంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాలొని తన పదో తరగతి సహచరులతో కలిసి బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు.ఎన్నో ఏళ్ల తర్వాత ఎదురుపడిన నేస్తాలను చూడగానే ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి. ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. "ఎలా ఉన్నావురా..?" అంటూ పలకరించుకుంటూ ఆనాటి పాఠశాల రోజులు, తరగతి గదుల్లో చేసిన అల్లరి, గురువుల మందలింపులు, కలిసి పంచుకున్న నవ్వులను గుర్తుచేసుకున్నారు. కొన్ని జ్ఞాపకాలు నవ్విస్తే.. మరికొన్ని కళ్లను చెమ్మగిల్లేలా చేశాయి.తమకు అక్షరాలు నేర్పి, జీవితానికి దారి చూపిన గురువులు సైతం సమావేశానికి హాజరుకావడంతో పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గురువులను ఆప్యాయంగా పలకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.50 ఏళ్ల నాటి మిత్రులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బ్యాచ్‌మేట్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఆత్మీయ కలయికలు మున్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి వచ్చిన చిన్ననాటి మిత్రులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శాలువాలతో సత్కరించి తన ఆత్మీయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. "చాలా ఏళ్ల తర్వాత నా పదో తరగతి స్నేహితులందరినీ ఇలా ఒకే చోట చూడటం మాటల్లో చెప్పలేని ఆనందాన్ని ఇస్తోంది. చిన్నతనంలో ఎన్నో కష్టాలు చూశాం.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. చూస్తుండగానే 50 ఏళ్లు గడిచిపోయాయి. ఈ వయసులో కూడా మనమంతా సంతోషంగా కలుసుకోవడం నిజంగా మన అదృష్టం.. దేవుడి దయ" అని అన్నారు."మీలో ఎవరికైనా ఏ కష్టం వచ్చినా.. అది నా పరిధిలో పరిష్కరించగలిగేది అయితే తప్పకుండా అండగా ఉంటా. మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటా. నా రాజకీయ ప్రయాణంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే అందులో మీ ప్రేమ, మీ కృషి, మీ ఆశీస్సులు మరువలేనివి" అని పేర్కొన్నారు."ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎలాంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడకుండా జీవించాను. నా వల్ల ఎవరికీ నష్టం జరగకూడదు.. ఎవరికీ కష్టం కలగకూడదనే ఆలోచనతో పనిచేశాను. ఈ రోజు నా చిన్ననాటి స్నేహితులైన మీ అందరి ముందు తలెత్తుకుని నిలబడేలా దేవుడు నాకు అవకాశం ఇచ్చాడు. అంతకంటే నాకు కావాల్సింది ఏముంటుంది అన్నారు .తన భార్య సహకారం ఎంతో ఉందని చింత ప్రభాకర్ గుర్తుచేసుకున్నారు. "★నేను ఎమ్మెల్యే కావడానికి, మున్సిపల్ చైర్మన్‌గా పనిచేయడానికి నా వెనుక మొదటగా నిలిచింది నా భార్య. నేను ప్రజల మధ్య తిరుగుతున్నప్పుడు ఆమె కుటుంబాన్ని చూసుకోకపోయి ఉంటే నా ప్రయాణం మరోలా ఉండేది. నా జీవిత ప్రయాణంలో ఆమె సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేను" అని అన్నారు.2009లో తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన "ఆ రోజుల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డాను.. చెప్పుకోలేని అవమానాలు ఎదుర్కొన్నాను. కానీ ప్రజల నిండు మనసు, వారి ప్రేమ, అండదండలే నన్ను నిలబెట్టాయి. ఆ ప్రజల ఆశీస్సులతోనే ఎమ్మెల్యేగా గెలిచాను" అని తెలిపారు.చివరగా చిన్ననాటి మిత్రులతో కలిసి నవ్వులు పంచుకుంటూ, ఫొటోలు దిగుతూ చింత ప్రభాకర్ ఉత్సాహంగా గడిపారు. 50 ఏళ్ల కాలాన్ని వెనక్కి తిప్పినట్టుగా సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనం.. ప్రతి ఒక్కరి హృదయంలో మరిచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.కార్యక్రమంలో రాములు గౌడ్, ఎం. వెంకటేశం, జనార్దన్, మనోహర్, కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, సుధీర్ రెడ్డి, చిక్కుల మల్లేశం, రామప్ప, శ్రీధర్ రెడ్డి, చక్రపాణి, విఠల్, పెద్దగొల్ల ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం





**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రేమ పేరుతో ఒక బాలికను వేధింపులకు గురిచేసి ఆ కుటుంబాన్ని హ త మార్చిన ప్రేమోన్మాది ని ఎన్కౌంటర్ చేసి పారేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శ ంక ర్ ఉ ద్వేగ ంతో మాట్లాడారు. షాబాద్ మ ండ ల ంలో బాలిక కుటుంబాన్ని, తన కుటుంబాన్ని కూడా హత్య చేసిన ఉన్మాది సంఘటన నేపథ్యంలో చలించిన ఆయన ఆదివారం షాబాద్ మండల కేంద్రానికి వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. బాలికకు నివాళులు అర్పించి అనాథగా మిగిలిన వికలాంగురాలిని ఆదుకునే నిమిత్తం లక్ష రూపాయలు ఆర్థికసాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్తు తెలంగాణను చలింపజేసిన ఈ సంఘటన అత్యంత దారుణమని అన్నారు. సర్వ సమాజం, రాజకీయ నాయకులు, పోలీసులు కూడా ఈ సంఘటన పట్ల సిగ్గుపడాలని అన్నారు. ఇలాంటి క్రూర మృగాన్ని కేసు పెట్టినా కూడా పట్టుకోకుండా పోలీసులు తప్పు చేశారని అన్నారు. కేవలం ఎస్ఐ, సిఐని సస్పెండ్ చేసి చేయి దులుపుకుంటే సరిపోదని ఈ సంఘటనకు బాధ్యత వహించి పోలీసు ఉన్నతాధికారులు అంతకుడు రాజ్ కుమార్ ను ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. కాయ కష్టం చేసుకుని బతికే ఒక కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకూడదని అన్నారు. ఇలాంటి వాళ్లను సమాజంలో తిరగనివ్వకుండా ముందే శిక్షించి ఉంటే ఈ సంఘటన జరిగేది కాదని అన్నారు. ఈ దుర్మార్గుడి సోదరుడు భాస్కర్ తన సోదరుని వెనకేసుకొచ్చి కేసులు కాకుండా కాపాడేవాడని, ఈ సంఘటనలో సోదరుడిని, నిందితుడి తండ్రిని కూడా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ తన పని తాను సక్రమంగా చేసి ఉంటే ఈ సంఘటన జరిగేది కాదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎన్ని కొత్త చట్టాలు తీసుకొచ్చినప్పటికీ వాటిని అమలు చేయాల్సిన బాధ్యత పోలీసుల మీదే ఉంటుందని అన్నారు. కానీ పోలీసులు ప్రతి తప్పుకు ఇతన్ని వెనుకోస్కొచ్చి ఇలాంటి కార్యక్రమాలలో స్పెషలిస్టుగా తయారు చేశారని ఆరోపించారు. కరడు కట్టిన ఇలాంటి నేరస్తులను విచ్చలవిడిగా రోడ్డుమీద వదిలేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా ఊకదంపుడు ఉపన్యాసాలకు పరిమితం కాకుండా అధికార వ్యవస్థ, పోలీసు వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూడాలని పేర్కొన్నారు. వికలాంగురాలు అయిన బాధితురాలికి నిరంతరం అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పద్మశాలిపురంలో భక్తి పారవశ్యం..
## అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించిన మహిళలు.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నూతన ధ్వజస్తంభ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయ పునరుద్ధరణలో భాగంగా నూతనంగా ప్రతిష్ఠించిన ధ్వజస్తంభానికి అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మహిళలు నిష్ఠతో తయారు చేసిన సంప్రదాయ బోనాలను తలపై ఎత్తుకుని ఆలయానికి తరలివచ్చారు.అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోతరాజుల విన్యాసాలు,డప్పు చప్పుళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఆలయంలో మంగళహారతులు,తీర్థప్రసాద వితరణతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఈ మహోత్సవానికి మైలార్‌దేవ్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పద్మశాలిపురంలో ఘనంగా పోచమ్మ తల్లి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ మండలం పద్మశాలిపురంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ నూతన శిలామయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి.ఈ వేడుకలను ఆలయ కమిటీ వారు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మైలార్‌దేవపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్ గౌడ్,స్థానిక నాయకులు,ఆలయ నిర్వాహకులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రంగాపూర్ వైభవంగా బీరప్ప స్వామి విగ్ర ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్



**షాద్నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని రంగాపూర్ గ్రామంలో బిరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ప్రజలందరికీ మంచిగా జరగాలని వీర్లపల్లి శంకర్ అన్నరు విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి అధ్యతి కార్యక్రమాల్లో ప్రజల మధ్య ఐక్యతను సోదర భావాన్ని పింపొందిస్తాయని పేర్కొన్నారు బీరప్ప స్వామి యొక్క అపారమైన కరుణ కృప కటాక్షాలు నియోజకవర్గం ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై నిరంతరం ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు భగవంతుని కృపతో సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసించాలని ఆయన అక్షరం చించారు ఈ వైభవ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ రంగాపూర్ సర్పంచ్ తనయుడు గోవు రవికుమార్ నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ సి డి తండా సర్పంచ్ ఎంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ బుగ్గనిగూడ సర్పంచ్ సాలయ్య ఉప సర్పంచ్ బసవరాజ్ సి డి తండా ఉప సర్పంచ్ రవీందర్ కల్వకోల్ శేఖర్ గౌడ్ హనుమంతురావు ఆకుల జ్ఞానేశ్వర్ కావలి కృష్ణ రాజగోపాల్ చెన్నకేశవులు , జింకల జంగయ్య గ్రామ ప్రజలు భక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ లో భాగంగా ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుల స్వీకరణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** భారత ఎన్నికల కమిషన్ అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హుల పేర్లను తొలగించే లక్ష్యంతో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఖమ్మం నగరంలోని 23వ డివిజన్‌లో సూపర్వైజర్ సతీష్ తో కలసి బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో) షేక్ జాన్‌బీ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి వారు నింపిన ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు.




**సంగారెడ్డి, నేటి శుభోదయ :** మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన షీ టీమ్.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని తారా డిగ్రీ కళాశాల ఎస్సీ హాస్టల్, మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్, ఎస్‌బీఐ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మొత్తం సుమారు 200 నుంచి 270 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి సేఫ్ మొబిలిటీ ఇనిషియేటివ్ (ప్రయాణ సమయంలో భద్రత), షీ టీమ్ సేవలు, సైబర్ నేరాల నివారణ, 1930 సైబర్ హెల్ప్‌లైన్, మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా భద్రత, చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిషేధ చట్టం–2006, పోక్సో చట్టం–2012, చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణ, భరోసా కౌన్సెలింగ్ సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అపరిచితులతో వ్యవహరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టీ–సేఫ్ యాప్ (డయల్–112) గురించి వివరంగా అవగాహన కల్పించారు.అలాగే మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే సంగారెడ్డి జిల్లా షీ టీమ్‌ను 8712656772 వాట్సాప్ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

## స్పెసిల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)లో ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోండి -తోకల శ్రీనివాస్ రెడ్డి.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్,టీన్ జీఓస్ కాలనీ,పద్మశాలిపురం,మధుబన్ కాలనీ,దుర్గ నగర్ ప్రాంతాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం సార్ హెల్ప్‌డెస్క్ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెసిల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,వారి ఓటు హక్కు పరిరక్షించబడేలా 50 మంది వాలంటీర్లను నియమించి ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా ఉచితంగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.హెల్ప్‌డెస్క్‌లో ఎన్యుమరేషన్ ఫారమ్‌ను సక్రమంగా నింపే విధానం, 2002 నాటి ఓటరు జాబితా (సార్) వివరాల సేకరణ,అవసరమైన పత్రాలపై మార్గదర్శకత్వం,ఓటరు వివరాలకు సంబంధించిన సందేహాల నివృత్తి, అలాగే ఓటు తొలగింపుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ఈ సార్ హెల్ప్‌డెస్క్ సేవలను సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఆడీకే జనార్ధన్,పాండు యాదవ్,నవర్ మురళీధర్ రెడ్డి,నర్సి రెడ్డి, కొండల్, బుచ్చి రెడ్డి,ఎల్ వి రెడ్డి,రాజకుమార్,రామకృష్ణ నరసింహ రెడ్డి,బత్కూ శ్రీను,నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పిసిఎల్ 6 క్రికెట్ టోర్న మెంట్ లో పాల్గొంటున్న పోటో, వీడియో గ్రాఫర్స్ టీం కి బలరాం యాదవ్ తోడ్పాటు..



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక పిసిఎల్–6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బలరామ్ యాదవ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక అసోసియేషన్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేదోడి కళ్ళల్లో వెలుగులు నింపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
తలకొండపల్లిలో..నిరుపేదల కంటి ఆరోగ్యానికి భరోసానిస్తూ దిగ్విజయంగా ముగిసిన "సుంకిరెడ్డి 5వ ఉచిత కంటి వైద్య శిబిరం..కంటి వైద్య శిబిరం వివరాలు. 7,000 మందికిపైగా సందర్శించగా,4,300 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు,3000 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి తలకొండపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమం సందర్భంగా..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ...* ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నైవారిచే ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరం అందరికి విజయవంతంగా సేవలు అందించి ఆదివారం ముగింపు కార్యక్రమం పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది,"ప్రజల ప్రేమ, నమ్మకం, ఆశీర్వాదాలే ఈ క్యాంప్ విజయానికి నాకు అతిపెద్ద భరోసా,శిబిరానికి వేలాది మంది ప్రజలు విశ్వాసంతో వచ్చిన క్షణాలు జీవితంలో మరచిపోలేని అనుభూతి, ప్రతి పేద కుటుంబంలో వెలుగు నింపాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాం, కంటిచూపు పొందిన ప్రతి ఒక్కరి ఆనందమే నాకు లభించిన గొప్ప బహుమతి,నాపై నమ్మకం ఉంచి ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన తలకొండపల్లి మండల ప్రజలకు, వైద్య బృందానికి, సేవా కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు,ప్రజాసేవే నా ధ్యేయం... మీ ఆశీర్వాదాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగిస్తాను." అని తెలిపారు,అలాగే..ఈ కార్యక్రమానికి గత పది రోజులుగా హాజరై విజయవంతం కావడానికి సహకరించిన మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కటికల శేఖర్,శ్రీను, వీరేష్,దాస్ నాయక్, చంద్రశేఖర్, ఇమ్మడి మహేష్, రామకృష్ణ ,రమేష్, సుధాకర్, వెంకటేష్, కళ్యాణ్ నాయక్ ,అంజన్ రెడ్డి, బాలస్వామి, శేఖర్ యాదవ్,కృష్ణనాయక్ ,శంకర్ నాయక్ ,ధర్మ నాయక్ ,శ్రీను నాయక్ ,రమేష్ నాయక్ ,నిర్మల శ్రీశైలం ,జ్యోతి రవీందర్ ,మల్లేష్, భారతమ్మ, శ్రీనివాస్, రజిత రాజు, నాయక్,మల్లేష్ రవి లతో పాటు,ఉపసర్పంచులు మూడవత్ భాస్కర్, రమేష్ యాదవ్,గుద్దేటి నరసింహ,లక్షమోని శ్రీను,దేరంగుల విజయ్, రమేష్ నాయక్, కోటేశ్వర్,రామావత్ నరసింహ,ఆంజనేయులు,విజయ్ కుమార్ గుప్తా,గోపాల్ నాయక్,కుమార్,యాదగిరి రెడ్డి,మాజీ ఎంపిపి సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ లు వెంకట్రాం రెడ్డి,నరేందర్ గౌడ్,రఘుపతి,మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,హాట్ నాయక్,మరియు సీనియర్ నాయకులు అంజయ్య శెట్టి,డేవిడ్,అనిల్,రాజేందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కొప్పు శ్రీశైలం,మురళీ గౌడ్, మరియు నాయకులకు,కార్యకర్తలకు శ్రేయోభిలాషులందరికీ,మరియు మీడియా మిత్రులకు మరియు శంకర నేత్రాలయ వైద్య బృందానికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6వ కంటి వైద్య శిభిరం సెప్టెంబర్ లో కడ్తల్ లో నిర్వహించబడుతుంది అని పేర్కొన్నారు,కంటి ఆపరేషన్లు చేయించుకున్న పేషెంట్లు మాట్లాడుతూ..."మాకు మళ్లీ కంటిచూపు వస్తుందని ఎన్నడూ ఊహించలేదు,ఆర్థిక పరిస్థితుల కారణంగా చికిత్స చేయించుకోలేక ఎన్నో సంవత్సరాలు ఇబ్బందులు పడ్డాం, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చొరవతో పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి, మాకు కొత్త జీవితాన్ని ప్రసాదించారు,ఈ ఉపకారానికి మా జీవితాంతం రుణపడి ఉంటాం,ఆయన సేవలను ఎప్పటికీ మరచిపోలేం, నియోజకవర్గంలోని పేదలు, వృద్ధులు, వికలాంగులకు పెద్ద దిక్కుగా నిలుస్తూ ఇంత పెద్ద సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం." అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో.. శంకర నేత్రాలయ వైద్యులు డా.అలెగ్జాండర్, పల్లవి, సలీల్ గారితో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,శ్రీరాములు, రఘు,యాదయ్య, మల్లేష్ ,విజయ్, శ్రీపతి, శేఖర్, శ్రీను,శివకాకి,భాస్కర్, మహేష్, సాయి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో దిద్దేల కిష్టమ్మ సేవలు చిరస్మరణీయం

### -మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**కేశంపేట్ల, నేటి శుభోదయ :**
కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీమతి దిద్దేల కిష్టమ్మ మృతి పట్ల కేశంపేట మాజీ జడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె నివాసానికి వెళ్లిన విశాల శ్రవణ్ రెడ్డి, కిష్టమ్మ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కిష్టమ్మ ప్రజాసేవ పట్ల ఎంతో అంకితభావంతో పని చేశారని, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆమె నిరంతరం కృషి చేశారని, గ్రామ ప్రజల హృదయాల్లో ఆమెకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆమె మరణం గ్రామానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.దివంగత కిష్టమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ ఆమెర్, జంగయ్య, మల్లయ్య, ముత్యాలు, బాలస్వామి, కాజా పాషా, రాజేందర్, మల్లేష్ తదితర గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని దివంగత నేతకు నివాళులర్పించారు. ఆమె సేవలను గ్రామ ప్రజలు స్మరించుకుంటూ నివాళి అర్పించారు.

## కార్మికుల తరపున పోరాడే సంఘం కష్టజీవుల పెన్నిధి శ్రమజీవుల ఆశా కిరణం ఏఐటీయూసీ -జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :**
కష్టజీవుల ఆశా కిరణం నిరంతరం శ్రమజీవుల హక్కుల కోసం పోరాడే సంఘం ఏఐటియుసి సంగం మాత్రమే అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు.శంషాబాద్ పట్టణంలో ఏఐటీయూసీ శంషాబాద్ మండల ఐదవ మహాసభ గిలక రాజు అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మహాసభను ప్రారంభించి మాట్లాడారు.1920లో ఏర్పడిన ఏఐటీయూసీ నాటినుండి నేటి వరకు దేశంలో రాష్ట్రంలో అనేక జిల్లాలో కార్మికుల పక్షాన నిలబడి పెట్టుబడిదారులను ఆనాటి భూస్వాములను రాజులను ఎదిరించి నిలబడి కార్మికులకు సాధించిన సంఘం ఏఐటియుసి అని ఆయన తెలిపారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లో తెచ్చి కార్మికుల బ్రతుకులను నాశనం చేస్తున్నారని ఆయన విమర్శించారు.కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు సమ్మె వేసే హక్కు లేకుండా చేసి పారిశ్రామికవేత్తల పాదాల దగ్గర కార్మికుల బ్రతుకులను పెట్టడం దుర్మార్గమని ఆయన దుయ్యబట్టారు.శ్రమజీవుల కష్టార్జితంతో సంపద పోగవుతున్న ఆ సంపద మీద కార్మికులకు హక్కులు లేవని ఏమాత్రం శ్రమ చేయని సోమరిపోతులు పెట్టుబడిదారులు సంపద మీద పెత్తనం చేస్తూ భూమ్మీదనే స్వర్గాన్ని అనుభవిస్తున్నారని ఆయన అన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ జెండా పట్టుకుని కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాసభలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి,మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,శంషాబాద్ మండలం సిపిఐ కార్యదర్శి నర్రగిరి,శీను,నరేష్ నాయక్,ప్రవీణ్ కుమార్ గౌడ్,వెంకటేష్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.మహాసభలో నూతన కమిటీ మండల అధ్యక్షులుగా టి.శ్రీను,ప్రధాన కార్యదర్శి గిలక రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉపాధ్యక్షులు రవికుమార్,ఏ శ్రీను,సహాయ కార్యదర్శులు ఏసు,పద్మ,మంజుల కమిటీ సభ్యులు పదిమందితో నూతన కమిటీ ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మీసాల ప్రకాష్ ప్రమాణ స్వీకారం



**వరంగల్, నేటి శుభోదయ :** తెలంగాణలో గ్రంథాలయ వ్యవస్థల బలోపేతానికి, గ్రంథాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.వరంగల్ నగరంలోని 19వ డివిజన్ "ఓ సిటీ" కమ్యూనిటీ హాల్‌లో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా మీసాల ప్రకాష్ ప్రమాణ స్వీకారం ఘనంగా ఆదివారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బైరెడ్డి బుగ్గారెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇస్తున్నామని, అందులో భాగంగానే మీసాల ప్రకాష్‌కు గ్రంథాలయ చైర్మన్ పదవి అప్పగించామని తెలిపారు.ఈ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రత్యేక శ్రద్ధతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ చేసిన కృషి ఎంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, స్మశానవాటికల అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టామని చెప్పారు.ప్రజల మధ్య నిత్యం ఉంటూ డివిజన్లలోని సమస్యలను గుర్తించి కొండా మురళీధర్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో గోపాల నవీన్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.రానున్న రోజుల్లో ఆయనకు రాష్ట్ర స్థాయి పార్టీ పదవి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖ ద్వారా రాష్ట్రంలోని ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, బాసర నుంచి భద్రాచలం వరకు వందల కోట్ల రూపాయలతో ఆలయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మేడారం మహాజాతర అభివృద్ధికి రూ.250 కోట్లు వెచ్చించామని, కృష్ణా పుష్కరాలు, గోదావరి పుష్కరాల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రానున్న గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక కార్పొరేటర్ స్థానాలు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం నూతన చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ, తాను 35 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం నుంచి టీపీసీసీ కార్యదర్శి వరకు వివిధ బాధ్యతలు నిర్వహించానని తెలిపారు.గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కడానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,ఎమ్మెల్యేలకు రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె ఆర్ నాగరాజు, మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్‌లకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ కే సముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాజీ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కలువాల నవనితరావు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అంబరీష్ మాజీ కార్పొరేటర్లు వస్కుల బాబు, జారతి రమేష్ బాబు, పల్లం రవి, సోమిశెట్టి ప్రవీణ్, దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేష్, చింతకుల అనిల్, కావేటి కవిత, బాలినేని సురేష్, గుండు పూర్ణచందర్, నాగపూరి కల్పనా, కతేరశాల వేణు, కేడల పద్మతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రతి ఎకరాకి సాగు నీరు అందిస్తాం.

### -వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఏన్కూరు, నేటి శుభోదయ :** ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. ఏన్కూర్ మండలం తిమ్మారావు పేట గ్రామ సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్ ఎస్కేప్ లాక్ ల గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వైరా రిజర్వాయర్ కు గోదారి జలాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని , సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రైతు బీమా, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గోదావరి జిల్లాల రాకతో రైతుల ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఖర్చు చేసి లక్షలాది ఎకరాల భూమిని సాగులో తీసుకొచ్చిందని అన్నారు. గోదావరి జిల్లాల రాకతో వైరా రిజర్వాయర్ కళకళలాడుతుందని దీంతో 25వేల ఎకరాల వరి సాగుకు రైతులు సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, సామిల్, సక్రు నాయక్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌గూడ రైతులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :**
బహదూర్‌గూడ రైతు భూ పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి రైతులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బహదూర్‌గూడలో మొత్తం సుమారు 1,400 ఎకరాల భూమిలో 650 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం తీవ్ర అన్యాయమని అన్నారు.ఈ భూముల విషయంలో రైతులు న్యాయపోరాటం చేసి హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకుని ఇప్పటికే తొమ్మిది నెలలు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.కోర్టు ఆదేశాలను గౌరవించకుండా హైడ్రా వంటి సంస్థలను ఉపయోగించి రైతులను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.హైడ్రా ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్ని ఎకరాల భూమిని,ఎవరి నుంచి,ఏ ప్రాతిపదికన స్వాధీనం చేసుకున్నారో ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులను బెదిరించి భూములు లాక్కోవాలని కాకుండా,వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.రైతుల భూములకు పట్టాదారు పాస్‌బుక్‌లు ఇవ్వకుండా,భూ హక్కులను నిర్ధారించకుండా,బుల్డోజర్లు,బస్ టెర్మినల్,మెట్రో రైలు,ఇతర ప్రాజెక్టుల పేరుతో సాగుభూములను స్వాధీనం చేసుకోవడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు.ప్రభుత్వం రైతులను ఒంటరిగా చేసి బెదిరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని,రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో గతంలో లక్షల ఎకరాల భూములను క్రమబద్ధీకరించారని,జీవో 58,59ల ద్వారా పట్టాలు,రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని గుర్తు చేశారు.ప్రస్తుతం వివాదాస్పదంగా ఉన్న ఈ భూములు ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూములుగా ఎక్కడా నమోదు కాలేదని తెలిపారు.అయినప్పటికీ దశాబ్దాలుగా సాగు చేస్తున్న నిరుపేద రైతుల నుంచి ప్రభుత్వం పన్నులు వసూలు చేసిందని,ఇప్పుడు అదే భూములపై హక్కులను ప్రశ్నించడం అన్యాయమని అన్నారు."పేదవాడి గొంతును వినిపించేది కమ్యూనిస్టులే. పేదల,రైతుల,కార్మికుల పక్షాన ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది.బహదూర్‌గూడ రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఐ అండగా నిలుస్తుంది" అని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,రామస్వామి,రైతు సంఘం నాయకులు ప్రభులింగం,సత్యనారాయణ,ఆర్ యాదగిరి.నర్రగిరి,అడ్వకేట్ సతీష్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,గ్రామ రైతులు కృష్ణ మోహన్,రాజు, కేఎం రాజు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో నీటి బోరు ప్రారంభోత్సవం

### -మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



**మంథని, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి బోరు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ...మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 9వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ నీటి బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు కుసుమ సురేష్, బొజ్జ శ్రీనివాస్, శ్రీను, నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఖమ్మం విద్యార్థి సుధగాని ఉపేక్షిత్ విజయకేతనం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
హైదరాబాద్‌లో నిర్వహించిన, 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్స్ మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన, విద్యార్థి సుధగాని ఉపేక్షిత్ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించాడు. గాడియం స్పోర్టోపియా స్కూల్ వేదికగా జరిగిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్–12 విభాగంలో పాల్గొన్న ఉపేక్షిత్ తన వేగంతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఖమ్మంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న ఉపేక్షిత్, డాక్టర్ సుధగాని కరుణాకర్ – భరణిక దంపతుల కుమారుడు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో కోచ్‌ల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా శిక్షణ పొందుతున్న ఆయన, రాష్ట్రస్థాయి పోటీల్లో 60 మీటర్ల పరుగుపందెంలో రజత పతకం, 300 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకం సాధించి ప్రశంసలు అందుకున్నాడు. అంతేకాకుండా ప్రైజ్ మనీని కూడా కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్‌కు మరోసారి మంచి గుర్తింపు లభించిందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. ఉపేక్షిత్ విజయంలో కోచ్‌లు గౌస్ పాషా, హలీం, అందించిన శిక్షణ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థిని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు. అలాగే జిల్లా క్రీడా ప్రముఖులు, అథ్లెటిక్స్ సంఘం ప్రతినిధులు, తల్లిదండ్రులు ఉపేక్షిత్ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## చిత్రకారిణి స్వాతి విజయ్ ప్రతిభకు డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) అభినందనలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** చిత్రకారిణి స్వాతి విజయ్ ప్రతిభకు డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) గారి అభినందనలుఖమ్మం నగరంలోని బొడేపూడి స్తూపం, రాధాకృష్ణ మందిరం సమీపంలో నివాసముంటున్న చిత్రకారిణి స్వాతి విజయ్ గారి నివాసాన్ని ప్రముఖ వైద్యులు, శ్రీ రక్ష హాస్పిటల్ చైర్మన్, శ్రీ రక్ష ఛారిటబుల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) గారు సందర్శించారు.ఈ సందర్భంగా స్వాతి విజయ్ గారు రూపొందించిన వివిధ రకాల చిత్రాలను డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) గారు పరిశీలించి, ఆమె కళా ప్రతిభను, సృజనాత్మకతను అభినందించారు. చిత్రకళలో స్వాతి విజయ్ గారు చూపిస్తున్న ప్రతిభను ప్రశంసిస్తూ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్వాతి విజయ్ గారి తల్లిదండ్రులు కంది నాగాచారి గారు, శశికళ గారిని కూడా డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) గారు శాలువాలతో సన్మానించి, ఇలాంటి ప్రతిభావంతమైన కళాకారిణిని ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డా. గొంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) గారు మాట్లాడుతూ, చిత్రకళ అనేది భావాలను, సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప కళ అని అన్నారు. ప్రతిభ కలిగిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించారు.

# సైకో రాజ్ కుమార్ ను నడి రోడ్డుపై ఉరి తీయాలి




**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సైకో రాజు కుమార్ నరమొదం అందరిని దిగ్భ్రాంతికి గురి అయిన దానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉరి తీయాలని రంగా రెడ్డి జిల్లా సర్పంచుల పోరం నాయకులు హెచ్చరించారు.ఆదివారం రంగా రెడ్డి జిల్లా ఉప సర్పంచ్ ల పోరం అధ్వర్యంలో మొన షాబాద్ లో సైకో రాజు కుమార్ అరుమందిని నరమేధం చేసిన కాసహికి వేతిరేకంగ నాడి రోడ్డుపై ఉరితియ్యాలని శంషాబాద్ లో భారీ ఎత్తున కోవ్వుతుల ర్యాలీ నిర్వహించారు.

# తెలంగాణ RTI కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు దంపతులకు శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం ఘన శుభాకాంక్షలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (RTI) కమిషనర్ శ్రీ పి.వి. శ్రీనివాసరావు గారు మరియు శ్రీమతి సృజన పుణ్య గారు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి.వి.) గారు, సీనియర్ వైద్యులు డాక్టర్ షేక్ ఏడుకొండల గారు, అలాగే శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం సభ్యులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దంపతులకు పట్టు శాలువాలతో ఘన సత్కారం నిర్వహించి, పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి, ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో డాక్టర్ జి.వి. గారు మాట్లాడుతూ, సమాజంలో పారదర్శకత, ప్రజాసేవ మరియు విలువలతో కూడిన పరిపాలనకు శ్రీ పి.వి. శ్రీనివాసరావు గారు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అలాగే వారి దాంపత్య జీవితం మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం సభ్యులు పాల్గొని, దంపతులకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

# బల్కంపేటలో ఏడంతస్తుల బోనం

- ❖ అద్భుత విన్యాసాలు..
- ❖ ఆకట్టుకున్న రామచంద్రయ్య..



**హైదరాబాద్, నేటి శుభోదయ :** నగరంలో ఆషాఢ బోనాల సందడి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో రామచంద్రయ్య అనే భక్తుడు ఏడంతస్తుల భారీ బోనాన్ని ఎత్తి తన అపారమైన భక్తిని చాటుకున్నాడు. కేవలం తలపై బోనం ఎత్తడమే కాకుండా, తన అద్భుతమైన శారీరక శక్తులతో, కఠినమైన విన్యాసాలు చేసి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. అమ్మవారికి బోనం సమర్పించే క్రమంలో తన దేహదారుఢ్యంతో చేసిన సాహసకృత్యాలు భక్తులను విశేషంగా అబ్బురపరిచాయి. ఏడంతస్తుల బోనాన్ని అవలీలగా మోస్తూ ఆయన ప్రదర్శించిన ప్రతిభ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయ్య ప్రదర్శించిన ఈ అద్భుత భక్తికి, సాహసాలకు ముగ్ధులైన తోటి భక్తులు ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.

# తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టాసా) సర్వసభ్య సమావేశంలో కీలక తీర్మానాలు




**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టాసా) ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ మానస హిల్స్ లో గల నిర్వాణ హోటల్ లో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.టాసా అధ్యక్షులు డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సంఘం గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి,ప్రభుత్వం,విశ్వవిద్యాలయ యాజమాన్యంతో నిర్వహించిన చర్చలు,సాధించిన విజయాలను వివరిస్తూ ఒక సంవత్సరం కార్యాచరణ నివేదికను సభ ముందుంచి ఆమోదించారు.సభలో ప్రధానంగా ఎం.ఎస్సీ,పీహెచ్డీ ఇంక్రిమెంట్లు,పీఆర్సీ బకాయిలు,కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీ ఏ ఎస్), బదిలీ విధానం,మహిళా ఉద్యోగుల శిశు సంరక్షణ సెలవు (చైల్డ్ కేర్ లీవ్ )కు సంబంధించిన ఆడిట్ అభ్యంతరాలు,2025–26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఖాతాల ఆమోదం,2026 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సభలో చర్చల అనంతరం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.పీజీ,పీహెచ్డీ అర్హతలు కలిగిన ఉద్యోగులకు మంజూరు చేసిన నాన్–కాంపౌండ్ అడ్వాన్స్ ఇంక్రిమెంట్లపై వచ్చిన ఆడిట్ అభ్యంతరాల పేరుతో పీఆర్సీ బకాయిలు లేదా జీతాల నుంచి ఎలాంటి రికవరీ చేయరాదని,ఈ అంశంపై ప్రభుత్వం నుంచి తగిన స్పష్టత వచ్చే వరకు ప్రతిపాదిత వసూళ్లను నిలిపివేయాలన్నారు.అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు,వివరణలు పొందేందుకు విశ్వవిద్యాలయం ఒకటి నుండి రెండు సంవత్సరాల గడువు కల్పించాలని తీర్మానించారు.అదేవిధంగా,కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్)కు సంబంధించిన అన్ని దరఖాస్తులను అధ్యాపకులు దరఖాస్తు చేసిన కాలంలో అమలులో ఉన్న సీ ఏ ఎస్ స్కోర్‌కార్డు,సంబంధిత మార్గదర్శకాల ప్రకారమే పరిశీలించి ఆమోదించాలని సభ డిమాండ్ చేసింది.సంఘం సమర్థవంతంగా పనిచేయడానికి ఎన్నికైన టాసా పదాధికారులను వారి పదవీకాలంలో విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలోనే నియమించే విధంగా సంఘం ఉపనియమాల్లో తగిన సవరణలు చేయాలని కూడా సాధారణ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.విశ్వవిద్యాలయం విద్యా మండలి ఆమోదించిన బదిలీ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని,అన్ని బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని,అలాగే బదిలీ చేయబడిన ఉద్యోగులందరికీ బదిలీ ప్రయాణ భత్యం (టీటీఏ)ను ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని తీర్మానించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని టీటీ ఏ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,భవిష్యత్తులో ప్రతి బదిలీకి సంబంధించిన భత్యాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయాన్ని కోరారు.మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ సెలవు (చైల్డ్ కేర్ లీవ్)విషయంలో ఏర్పడిన ఆడిట్ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కూడా సభ నిర్ణయించింది.ఈ సమావేశంలో టాసా అధ్యక్షులు డా.కె.పవన్ చందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి డా.సల్లా సౌజన్య,ఉపాధ్యక్షులు డా.జె.కమలాకర్,సంయుక్త కార్యదర్శి డి.రమేష్,కోశాధికారి డా.పి.ప్రశాంత్,కేంద్ర కార్యవర్గ సభ్యులు,కార్యవర్గ ప్రతినిధులు,వివిధ కళాశాలలు,పరిశోధనా కేంద్రాలకు చెందిన శాస్త్రవేత్తలు,అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకత్వం ఉద్యోగుల హక్కులు,సంక్షేమం,సేవా భద్రత,విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం టాసా నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని,సాధారణ సభలో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలని విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని కోరింది.కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎం రమేష్, డాక్టర్ అఫిఫా జహాన్ లను నియమిస్తూ సర్వ సభ్య సమావేశం తీర్మానం చేసింది.

# చిన్నంబావి మండలంలో ఆర్డీవో బన్సీలాల్ ఆకస్మిక తనిఖీలు





**చిన్నంబావి, నేటి శుభోదయ :** కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) బన్సీలాల్ చిన్నంబావి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. మండల తహసీల్దార్ శ్రీనివాస్ నేతృత్వంలో దగడపల్లి, అమ్మాయిపల్లి, పెద్దమరూరు గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసిన ఆర్డీవో.. ప్రతి అర్హుడి వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు.

**ఆందోళన వ్యక్తం చేసిన తహసీల్దార్ శ్రీనివాస్:**
ఈ తనిఖీల్లో భాగంగా మండల తహసీల్దార్ శ్రీనివాస్ మండలంలోని ఓటర్ల జాబితా కంప్యూటరీకరణ (డిజిటలైజేషన్) ప్రక్రియపై ప్రత్యేకంగా స్పందించారు. ప్రస్తుతం మండలంలో ఈ ప్రక్రియ ఆశించిన స్థాయిలో వేగంగా జరగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాల నమోదు పురోగతికి సంబంధించిన నివేదిక పట్టికను ఆయన అధికారుల వాట్సాప్ గ్రూపుల్లో విడుదల చేశారు.ముఖ్యంగా పెద్దమరూరు, లక్ష్మి పల్లి, కొప్పునూరు వంటి గ్రామాల్లో ఓటర్ల వివరాల నమోదు శాతం ఇంకా చాలా వెనుకబడి ఉందని తహసీల్దార్ వేలెత్తి చూపారు. కంప్యూటరీకరణ ప్రక్రియను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లోని యువత, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఓటర్ల నమోదు అధికారులకు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆయన ప్రత్యేకంగా రిక్వెస్ట్ (విజ్ఞప్తి) చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ పర్యవేక్షకులు కురుమూర్తి, వివిధ గ్రామాల బీఎల్ఓలు, పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హోంగార్డు సమస్యలు కిషన్ రెడ్డి దృష్టికి

**- హోంగార్డుల ఉద్యోగ భద్రత కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి**




**వనపర్తి , నేటి శుభోదయ**
దేశవ్యాప్తంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు చట్టంలో మార్పులు చేయాలని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా హోంగార్డులసంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో సమర్పించిన ఈ వినతిలో, దేశవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటికీ వాలంటీర్లుగానే కొనసాగుతున్నారని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు సుమారు 70 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వాలంటీర్ వ్యవస్థ కారణంగా హోంగార్డులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, ఇతర సంక్షేమ సౌకర్యాలు లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు. హోంగార్డుల ఆర్థిక పరిస్థితులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని మార్చి, చట్ట సవరణల ద్వారా శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా 1946–47, 1962–63 నాటి హోంగార్డ్ చట్టాల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం కోసం కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆఫీసర్స్ నారాయణ రెడ్డి, నర్సింగ్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేయవచ్చు -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని/పెద్దపల్లి, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ ) సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ఓటర్స్ పోర్టల్ ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా ఎపిక్ నంబర్‌తో లాగిన్ అయి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) – ఫిల్ ఏనుమేరేషన్ ఫామ్ (ఈఎఫ్) ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా (సర్ )కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం (ఏసీ), పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ సర్ సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 సర్ వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే అక్నొలెడ్జిమెంట్ / రిఫరెన్స్ నెంబర్ ను డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ ), ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మియాపూర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని పర్యవేక్షించిన యలమంచి ఉదయ్ కిరణ్..



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ స్థానిక నాయకులు, నివాసితులతో కలిసి మియాపూర్ పరిధిలోని పలు ప్రాంతాలు, మక్తా డివిజన్‌లోని ప్రజా షెల్టర్స్, బీకే ఎంక్లేవ్‌తో పాటు ఇతర నివాస ప్రాంతాలను సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకొని, తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలనిపిలుపునిచ్చారు.అదేవిధంగా, ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో కూడా సులభంగా సమర్పించవచ్చని వివరించి, ఫారమ్‌ను ఎలా పూరించాలో మియాపూర్ ప్రజలకు దశలవారీగా స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రావిపాటి వెంకటేశ్వర్లు, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీనివాస్,ధనుంజయ , ఎంసీ రెడ్డి ,రామ కృష్ణ, శ్రీను, నవీన్, వంశీ, ప్రవీణ్, రామ్, శశితో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు , కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్నీ జయప్రదం చేశారు

## కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నాయకులవుతారు ..
### - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**మియాపూర్, నేటి శుభోదయ :** కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నాయకులవుతారనీ, కులం, మతం చూసి కాదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఉమ్మడి మియాపూర్ డివిజన్, న్యూ కాలని లో బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో 57 బూత్ లున్నాయనీ, ఆశావహులకు ఇది మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకొంటూ. బస్తీలోకి, అపార్ట్ మెంట్ లకు వెళ్ళి ఓట్ నమోదు చేయంచాలి అన్నారు. శేరిలింగంపల్లి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ వాళ్ళు తప్పా ఎవరు తిరుగుతలేరనీ ప్రజలే చెప్తున్నారని, మీరు ఇంటింటికి తిరిగి పరిచయాలు పెంచుకోవాలని సూచించారు. నాయకులు నాయకులుగా ఉంటూనే కార్యకర్తలను కాపాడుకునే వాళ్ళు మాత్రమే నాయకులు అవుతారనీ, అలా ప్రజల్లోకి వెళ్లండి తెలిపారు. సర్వే లో బిఆర్ ఎస్ మొదటి స్థానంలో ఉండగా, కాంగ్రెస్ మూడో స్థానంలో ఉందనీ అన్నారు. ఈ మధ్య సీఎం రేవంత్ రెడ్డి కోర్టు కేసులో ఉన్న భూమిలో సీఎంసీ బిల్డింగ్ నిర్మాణానికి ఎలా శంకుస్థాపన చేశారనీ. ఇది వారికున్న అవగాహన లోపమా లేక ప్రజలను మభ్యపెట్టడమేనా అని ప్రశ్నించారు. అన్ని అభి వృద్ధి పనులు చేసింది బిఆర్ఎస్ అని అందరికి తెలుసనీ, మహిళలకు చీరలిచ్చి కళ్ళ పరీక్షలు చేసుకొని మీ ఆస్తుల వివరాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు ఎగ్గొట్టడానికి ఇదో కుట్ర అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు మూడు సీట్లు కూడా రావు, గుర్తు పెట్టుకో, గ్రామాల్లో కాంగ్రెస్ అంటేనే చీదరించుకుంటున్నారనీ అన్నారు. ప్రజల పక్షాన నిలబడ్డవాల్లే నాయకులవుతారు కానీ కులం చూసి కాదన్నారు. శేరిలింగంపల్లి లో ఎక్కువ సీట్లు గెలిస్తే మేయర్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.క్షేత్ర స్థాయిలో తిరగాలని, అన్ని డివిజన్ లో గెలిపించాలి, మళ్ళీ రివ్యూ మీటింగ్ పెడతాను.అందరిని కలుపుకొని వెళ్లాలని, మీ వెంట నేనుంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలను ఇబ్బందులు పెట్టేవారిని అదే రీతిలో సమాధానం చెప్తామన్నారు. అధికారులు కూడా ఆచితూచి ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, రంగారావు, రోజా కలిదిండి, బిఎస్ ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, కొంచె శివరాజ్ ముదిరాజ్, గంగారం నర్సింగ్ రావు, వరలక్ష్మి, డాక్టర్ బిక్షపతి, జంగం సంఘమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ..




**మియాపూర్, నేటి శుభోదయ :** ఆదివారం నాడు మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ ప్రగతి కళా మండపంలో జరిగిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమంలో 267 మంది క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్స్ చేయించుకున్నారు. దీనిలో157 మంది మహిళలు, 110 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇంటి భోజనం కి ప్రాధాన్యత ఇస్తూ , ప్లాస్టిక్ రహిత వాతావరణం నెలకొల్పడినప్పుడే క్యాన్సర్ బారి నుండి విముక్తి కాగలుగుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు అందరూ కూడా జంక్ ఫుడ్ మరియు ప్లాస్టిక్ వస్తువులు వాడటం అలవాటు పడిపోయి లేని రోగాలు తెచ్చుకుంటున్నారని అన్నారు. మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారుశేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ , సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి దోనెపూడి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 44 సేవ కార్యక్రమలు చేయడం జరిగినది, ఇప్పటివరకు 18 ఉచిత వైద్య శిబిరాలు పెట్టడం జరిగినది, అలాగే ఇది 19 వ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం అని తెలిపారు, మియాపూర్ డివిజన్ నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాన్సర్ టెస్టులు , స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కార్యక్రమంను సమన్వయం చేశారు. ప్రగతి ఎంక్లేవ్ తరుపున సమ్మెట ప్రసాద్, స్వామి డాక్టర్ రవి, శ్రీమతి విశాలాక్షి , రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , బాబ్జి, సత్యనారాయణ, రాజేశ్వరి, పద్మశ్రీ, మంజుల, లావణ్య, ఉమాదేవి, కృష్ణవేణి, శాంతి, సువిన, భవాని, కమల, గాయత్రి, శ్రీదేవి, సరళ , ప్రసన్న, పద్మావతి, ఛాయాదేవి, ఈశ్వరి, శ్రీవిద్య, దివ్య , బిందు, డాక్టర్ శ్రీదేవి, స్వర్ణ, భవాని, శైలజ , శ్రీ ,స్వప్న, పద్మ, కీర్తి, హిమబిందు, మియాపూర్ డివిజన్ డీ ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, డాక్టర్ రవికుమార్, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి , శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్,పెదబాబు, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, యశ్వంత్, ప్రసాద్, వెంకటరావు, మూర్తి , నాని, రాము లు పాల్గొనడం జరిగినది.

## ఎస్ఐఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలి..
## - ఓటు హక్కు కోల్పోవద్దు..

**గగన్ పహాడ్ బస్తీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలనలో నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** ఎస్ఐఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలని నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఆదివారం నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు.ఎన్యుమరేషన్ ఫారంను సరైన విధంగా ఎలా నింపాలి,ఓటర్ల వివరాలను ఎలా నమోదు చేయాలి,అలాగే 2002 నాటి ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను సేకరించే విధానం గురించి కార్యకర్తలు,సంబంధిత సిబ్బందికి సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,ప్రతి అర్హుడి వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైందని,ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వివరాలను సమర్పించాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్‌పై ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో అవగహన కల్పిస్తున్నామన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదైన ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగహన కలిగి ఉండాలని సూచించారు.ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని,ఎస్ఐఆర్ ప్రక్రియన నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని శీలం తిరుపతిరెడ్డిసూచించారు.మ్యాపింగ్‌తో సంబంధం లేకుండా ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి సమర్పించిన ప్రతి ఓటరును జూలై 31న ప్రచురించే ముసాయిదా ఓటరు జాబితాలో చేరుస్తారని తెలిపారు.ఓటర్ల నుండి ఎస్ఐఆర్ దరఖాస్తులు పంపిణీ,స్వీకరణ చేశామని ఆయన తెలిపారు.ఎన్ని పనులు ఉన్నా పక్కన పెట్టి ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ఎన్యుమరేషన్ ఫారాన్ని సక్రమంగా పూర్తి చేసి బీఎల్ఓకు అందజేయాలని సూచించారు.ఇలా చేయడం ద్వారా ఓటు హక్కు పరిరక్షించబడుతుందని తెలిపారు